ఏలూరు ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 35.0
కనిష్ఠం : 27.0





కొలుసు పార్థసారథి



బడేటి చంటి



సొంగా రోషన్ కుమార్



చింతమనేని ప్రభాకర్



కామినేని శ్రీనివాస్



పత్సమట్ల ధర్మరాజు



చిర్రి బాలరాజు

కూటమి జోష్

శాసన సభలో ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం

కూటమి శాసన సభ్యులలో జోష్ నెలకొంది. శుక్రవారం అమరావతిలోని శాసనసభలో జిల్లాకు చెందిన శాసన సభ్యులతో ప్రొటెమ్ స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రమాణం చేయించారు. నూజివీడు ఎమ్మెల్యే, మంత్రి కొలుసు పార్థసారథితో పాటు ఎమ్మెల్యేలు బడేటి చంటి (ఏలూరు), సొంగా రోషన్ కుమార్ (చింతలపూడి), చింతమనేని ప్రభాకర్ (దెందులూరు), పత్సమట్ల ధర్మరాజు (ఉంగుటూరు), చిర్రి బాలరాజు (పోలవరం), కామినేని శ్రీనివాస్ (కైకలూరు) ప్రమాణ స్వీకారం చేశారు. ఐదేళ్ల అరాచక పాలనకు తెరపడి నూతనంగా కొలువు దీరిన నిండుశాసన సభలో జిల్లాలోని ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేయడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల్లో సందడి నెలకొంది.

కూర్చోబెట్టి జీతం ఇస్తున్నారు..

అంబులెన్సులు తిరగకుండానే డీజిల్ సొమ్ము డ్రా • ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో ఇదో మాయాజాలం



ఏలూరు క్రైం, జూన్ 21 : ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో కొంతమంది ఉద్యోగులను ఖాళీగా కూర్చోబెట్టి ఏ పని చేయించుకోకుండా ఏళ్ల తరబడి జీతాలు ఇస్తున్నారంటే ఆశ్చర్యపోక తప్పదు. సాధారణంగా వర్క్ అడ్జెట్‌మెంట్ అంటూ ఖాళీగా ఉన్న ఉద్యోగులను వేరే పనులకు తాత్కాలికంగా వినియోగిస్తూ ఉంటారు. ఇక్కడ మాత్రం తాము ఏపని చేయమని తమకు ఇచ్చిన డ్యూటీ మాత్రమే చేస్తామని భీష్మించుకుని కూర్చోవడంతో అధికారులే అవాక్కవుతున్నారని తెలుస్తోంది. ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో అంబులెన్సులు డ్రైవర్లుగా ఐదుగురు ఉద్యోగులు పనిచేస్తున్నారు. ట్రామాకేర్ విభాగానికి చెందిన ఇద్దరు డ్రైవర్లు, కంటి విభాగానికి చెందిన ఒకరు, బ్లడ్ బ్యాంక్ విభాగానికి చెందిన ఇద్దరు ఉన్నారు. బ్లడ్ బ్యాంక్‌కు సంబంధించి స్టోరేజీ వాహనం, మరో అంబులెన్సు ఉంది. ఆసుపత్రికి సంబంధించి గవర్నమెంటు అంబులెన్సు ఒకటి ఉంది. గుప్తా ఫౌండేషన్ ద్వారా అందజేసి అంబులెన్సు మరొకటి ఉంది. కంటి విభాగానికి సంబంధించి ఇంకో అంబులెన్సు ఉంది. ప్రస్తుతం కంటి విభాగం అంబులెన్సు మరమ్మతులో ఉంది. మిగిలిన అంబులెన్సులు పనిచేస్తున్న వాటి వినియోగం లేదు. వీవీఐపీల పర్యటన సందర్భంగా మాత్రమే ఏదోఒక అంబులెన్సును వినియోగిస్తున్నారు. ట్రామాకేర్ అంబులెన్సు దానికి సంబంధించిన డ్రైవర్లు జాతీయ రహదారిపై ఏ మైనా ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను ఏలూరు ప్రభుత్వాసుపత్రిలోని ట్రామా సెంటర్‌కు తీసుకురావడం, మెరుగైన చికిత్స నిమిత్తం ఉన్నత ఆసుపత్రులకు పేషెంట్లను ఉచితంగా తీసుకువెళ్ళాలి. ట్రామా కేర్‌కు సంబంధించిన నిధులు అన్ని కేంద్ర ప్రభుత్వమే మంజూరు చేస్తుంది. పదవ నెంబర్ జాతీయ రహదారిపై మన రాష్ట్రంలో 9 ట్రామా కేర్ సెంటర్లను ఏర్పాటు చేయగా జిల్లాకు సంబంధించి ఏలూరు ప్రభుత్వాసుపత్రిని ఈ సెంట ర్‌ను ఏర్పాటు చేశారు. ఇక్కడ ఉన్న అంబులెన్సు జాతీయ రహదారిపై నుంచి ఒక క్షతగాత్రుడిని కూడా ఏనాడూ తీసుకొచ్చిన ఘటనలు లేనేలేవు. రిఫరల్ మాత్రం విజయవాడ, గుంటూరుకు తీసుకువెళ్ళేవారు. ప్రస్తుతం ఏడాది నుంచి ఈ వాహనాన్ని మూలనపెట్టేశారు. బ్లడ్ బ్యాంక్‌నకు సంబంధించి వాహనాలు క్యాంపులకు వెళ్తూ ఉంటాయి. కంటి విభాగానికి సంబంధించి ఉన్న డ్రైవర్ నెలకు రెండు క్యాంపులను నిర్వహిస్తూ ఉంటారు.

ఉన్నతాధికారులకు ఫిర్యాదులు

ప్రభుత్వ అంబులెన్సు, ట్రామాకేర్‌కు సంబంధించిన డ్రైవర్లు వారికి అత్యవసర విభాగ సమీపంలో కేటాయించిన రెస్ట్‌రూములో స్నేహితులతో కలిసి కాలక్షేపం చేస్తున్నారని ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదులు అందాయి. ఎప్పుడు చూసినా ఆ రూములో గుంపులు గుంపులుగానే ఉంటారని చెప్తున్నారు. అంబులెన్సులు మరమ్మతులు చేయిస్తే వాటిని వెంటనే మరమ్మతులు వచ్చే విధంగానే చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. కొంత కాలం నుంచి అక్కడ ఉన్న డ్రైవర్స్ కాలక్షేపం చేస్తున్నారని వారిని వేరే విధుల్లో వినియోగించుకోవడానికి అధికారులు చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. ఆసుపత్రిలో సిబ్బంది కొరతతో సతమతమవుతూనే ఉన్నారు. ఉన్న వారిపైనే భారం పడుతూనే ఉంది. కనీసం ఓపీల క్యూ వద్ద సిబ్బందే ఉండడం లేదు. వారిని ఇలాంటి పనులకైనా వినియోగించుకునే వెసులు బాటు (వర్క్అడ్జెట్‌మెంట్) ఉన్నప్పటికీ ఆ చర్యలు ఏమీ తీసుకోలేదనే విమర్శలు ఉన్నాయి. మెడికల్ కాలేజీకి రెండు ప్రత్యేక ఏసీ బస్సులు వచ్చాయి. ఏలూరు ప్రభుత్వాసుపత్రి ఆవరణలో హాస్టల్‌లో ఉన్న మెడికోలను డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఉన్న మెడికల్ కాలేజీకి ప్రతి రోజు తీసుకువెళ్ళి తీసుకురావడానికి ప్రతి రోజు ఈ బస్సులను ఉపయోగిస్తున్నారు. దీనికి ఇద్దరు డ్రైవర్లను అదనంగా నియమించుకున్నారు. వాస్తవానికి మెడికల్ కాలేజీ, ప్రభుత్వాసుపత్రి ఒకే విభాగానికి సంబంధించినవే ఇక్కడ డ్రైవర్లను వినియోగించుకోవచ్చు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారనే విమర్శలు వస్తున్నాయి. మరో విశేషం ఏమిటంటే అంబులెన్సు తిరుగకుండానే యథావిధిగా డీజిల్ బిల్లులు డ్రా చేస్తున్నట్టు సమాచారం. లాక్ బుక్‌ను, వాహన కిలోమీటర్లను పరిశీలిస్తే వాస్తవాలు తెలుస్తాయని చెబుతున్నారు. మొత్తం మీద ఉన్నతాధికారులు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ దృష్టి సారించి ప్రక్షాళన చేయాల్సి ఉంది.

24న 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' నిర్వహణ

ఏలూరు కలెక్టరేట్, జూన్ 21 : ఏలూరు జిల్లా కలెక్టరేట్‌లో, జిల్లాలోని అన్ని డివిజనల్, మండల మున్సిపల్ కార్యాలయాల్లో ఈనెల 24న సోమవారం ఉదయం 10 గంటల నుంచి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహించనున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కంటి తుడుపే!

ఖరీఫ్ పంటలకు మద్దతు ధరలు ప్రకటించిన కేంద్రం

- వరి సాధారణం/ ఏ గ్రేడ్‌కు క్వింటాలుకు రూ. 117.. మొక్కజొన్న రూ. 135 పెంపు
- గిట్టుబాటు కాదంటూ పెదవి విరుస్తున్న రైతులు
- పెరిగిన సాగు ఖర్చులు.. తగ్గిన రాబడి





ఏలూరు సిటీ, జూన్ 21 : ఖరీఫ్ పంటల సాగుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరలను ప్రకిటించింది. గతంలో పెంచిన ధరలతో పోలిస్తే ఈసారి సాగు ఖర్చులు విపరీతంగా పెరిగినా సాధారణం గానే మద్దతు ధరలు పెంచారని కౌలు రైతు సంఘాలు పేర్కొంటున్నాయి. ఇటీవల కాలంలో వివిధ పంటల సాగుకు సంబంధించి సాగు ఖర్చులు రెట్టింపైనా దిగుబడులు అంతంత మాత్రంగానే ఉంటున్నాయని, సార్వా, దాళ్వాలో దిగుబడులను బట్టి పరిశీలిస్తే రైతులు ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తోందని కౌలు రైతులు వాపోతున్నారు. సార్వా, దాళ్వాలో సాగు ఖర్చులు ఎకరానికి రూ.95 వేలు అవుతున్నా, దిగుబడులు ఎలా వచ్చినా కౌలుతో కలిపితే ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలతో సరిచేసి చూస్తే సాగు ఖర్చులు రాని పరిస్థితి కనిపిస్తోందని రైతు సంఘాలు పేర్కొంటున్నాయి. కేంద్ర ప్రభుత్వ ధరల నిర్ణయాత్మక కమిటీ (కమిషన్ ఫర్ అగ్రికల్చర్ కాస్ట్ అండ్ ప్రైసెస్) ఖరీఫ్ పంటల మద్దతు ధరలను నిర్ణయించి కేంద్ర ప్రభుత్వానికి పంపించగా, ఖరీఫ్ పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరలను నిర్ణయించింది. ఈ మద్దతు ధరలలో వరికి సంబంధించి క్వింటాల్‌కు రూ. 117, మొక్కజొన్నకు క్వింటాల్‌కు రూ. 135, కంది పంటకు క్వింటాలుకు రూ.550, నువ్వులు క్వింటాల్‌కు రూ. 632 వరకు మద్దతు ధరలను పెంచారు. వరి, మొక్క జొన్నతో పోలిస్తే అపరాల ధరలు కొంచెం ఎక్కువగా కనిపించినా సాగు ఖర్చులతో పోలిస్తే అవి సాధారణమేనని రైతులు చెబుతున్నారు. సాగు ఖర్చులు ఆధారంగా మద్దతు ధరలు పెంచుతున్నామని చెబుతున్నా వాస్తవ పరిస్థితులతో పోలిస్తే మద్దతు ధరలు గిట్టుబాటు కావడం లేదనే విమర్శలు సర్వత్రా వినవస్తున్నాయి.

2024-25 ఖరీఫ్ సీజన్‌కు పంటల కనీస మద్దతు ధరలు (కింటాల్‌కు రూ.)

పంట పేరు	2023-24	2024-25	పెంచిన ధర
వరి సాధారణం	2,183	2,300	117
వరి ఏ గ్రేడ్	2,203	2,320	117
జొన్న హైబ్రీడ్	3,180	3,371	191
జొన్న మాల్దండి	3,225	3,421	196
సజ్జలు	2,500	2,625	125
రాగి	3,846	4,290	444
మొక్కజొన్న	2,090	2,225	135
కంది	7,000	7,550	550
పెసర	8,558	8,682	124
మినుము	6,950	7,400	450
వేరుశనగ	6,377	6,783	406
పొద్దు తిరుగుడు	6,760	7,280	520
సోయాబీన్ (పచ్చ)	4,600	4,892	292
నువ్వులు	8,635	9,267	632
వలిశలు (నైగర్‌సీడ్)	7,734	8,717	983
పత్తి (మధ్యరకం)	6,620	7,121	501
పత్తి (పొడవురకం)	7,020	7,521	501

ఎకరం వరి ఖర్చులు..

ఆకుమడి విత్తనాలు	2000
దమ్ము	4000
లంకల బాగుచేత	1500
ఊడుపు, ఆకుతీత	5000
మందులు జల్లినందుకు కూలి	1500
ఎరువులు (రెండు కోటాలకు)	5000
పొటాష్, గుళికలు	1200
పురుగుమందులు, స్ప్రేర్లు (4సార్లు)	11000
ఎలుకల నివారణ	500
కోతమిషన్, ట్రాక్టర్‌కు..	6000
ధాన్యం ఆరబోత, పట్టుబడి	2,500
ఏడు బస్తాల ఎరువులు	10000
దాళ్వాలో ఖర్చులు	52,200
మొత్తం కలిపి..	94,400

ఇవి గాక కౌలు ఖర్చులు 36 బస్తాలు

సరిపోవడం లేదు..

ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర సాగు ఖర్చులకు సరిపోవడం లేదు. రైతులు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న ప్రధాని మోదీ ఈ రకంగా మద్దతు ధరలు ప్రకటించడం వల్ల ఆదాయం పెరిగే పరిస్థితులు కనిపించడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం పునః పరిశీలన చేసి స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం మద్దతు ధరలు ప్రకటించి ఆదుకోవాలి.

- వాడపల్లి రామారావు, మదేపల్లి, ఏలూరు మండలం, కౌలు రైతు

మద్దతు ధరల పెంపు అంతంత మాత్రమే..



ఖరీఫ్ పంటలకు మద్దతు ధర అంతంత మాత్రమే పెంచారు. సాగు ఖర్చులు విపరీతంగా పెరిగినా ఆ స్థాయిలో మద్దతు ధరలు పెంచలేదు. వరి సాగులో ఎకరానికి సాగు ఖర్చులు రూ. 1,28,400 వరకు అవుతుండగా ప్రస్తుత మద్దతు ధర ప్రకారం ఎకరానికి దిగుబడులు ఆధారంగా పరిశీలిస్తే రూ. 87,975 మాత్రమే ఆదాయం లభిస్తోంది. ఈ రకంగా పరిశీలిస్తే కౌలు రైతులు ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తోంది. సాధారణంగా ఎకరం వరి సాగుకు సంబంధించి సాగు ఖర్చులు రూ. 94,600, కౌలు రైతు ఖర్చులు, వడ్డీతో కలిపితే రూ.34,000, కలిపి మొత్తం ఎకరానికి రూ.1,28,400 ఖర్చు అవుతోంది. అయితే దిగుబడులు పరిశీలిస్తే రెండు పంటలకు కలిపి మొత్తం 85 బస్తాలు (75 కేజీలు) వస్తే, అందులో కౌలు కింద 36 బస్తాలు తీసివేసి మద్దతు ధర ప్రకారం పరిశీలిస్తే ఎకరానికి రెండు పంటలకు కలిపి మొత్తం ఆదాయం రూ.87,975 వరకు వస్తోంది. ఈ రకంగా పరిశీలిస్తే రూ. 40,425 వరకు నష్టపోవాల్సి వస్తోంది. మిగిలిన పంటలు పరిస్థితి అదే విధంగా కనిపిస్తోంది.

- కె.శ్రీనివాస్, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి

విహారం..విషాదం

- రామాపురం బీచ్‌లో నలుగురు గల్లంతు
- రెండు మృతదేహాలు లభ్యం.. మరో ఇద్దరి కోసం గాలింపు
- ప్రాణాలతో బయటపడ్డ మరో ఏడుగురు



తేజ (ఫైల్)



కిశోర్ (ఫైల్)



అమల్ రాజా (ఫైల్)



నితిన్ (ఫైల్)

పెదవేగి, జూన్ 21 : ఏకబిగిన పనిచేసిన మిత్రులంతా సరదాగా గడిపి వద్దామనుకుని బీచ్‌కెళ్తే.. చివరికి వారికి విషాదమే మిగిలింది. రెక్కాడితేకాని డొక్క నిండని కుటుంబాలకు చెందిన పదకొండు మంది మిత్రులు వారంతా. వారిలో కొంతమంది చదువుకుంటున్నారు. వేసవి సెలవుల్లో ఖాళీగా ఉండకుండా తల్లిదండ్రులకు చేదోడుగా ఉంటుందనే ఆలోచనతో పనులకు వెళ్ళారు. తిరిగి కళాశాలలకు వెళ్లే సమయం రావడంతో సరదా గడపడానికి మిత్రులంతా కలసి బీచ్‌కు వెళ్ళి సరదాగా గడిపారు. ఇంతలో పెను అల ఒకటి వారిని కబళించింది. వారిలో కొంతమంది ప్రాణాలతో బయటపడగా, నలుగురు అలల తాకిడికి గల్లంతయ్యారు. రెండు మృతదేహాలు లభ్యంకాగా, మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి..

పెదవేగి మండలం దుగ్గిరాలకు చెందిన జాల కిశోర్ (26) ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ పెళ్ళిళ్ళలకు డెకరేషన్ పనులు చేస్తుంటాడు. అతని సమీప బంధువులతో పాటు మరి కొంతమంది యువకులు అతనితో పాటు ఆ పనులకు వెళ్తుంటారు. వారిలో కొంతమంది ఇంటర్ పూర్తిచేసినవారు ఉన్నారు. మొత్తం 11 మంది మిత్రుల్లో ఎనిమిది మంది దుగ్గిరాలకు చెందిన వారు కాగా, ముగ్గురిది అంకన్నగూడెం. తిరిగి కళాశాలకు వెళ్ళే సమయం కావడంతో అందరూ కలిసి సరదాగా గడిపివద్దామని బాపట్ల జిల్లా వేటపాలెం దగ్గర రామాపురం బీచ్‌కు వెళ్లడం కోసం ఇంటిదగ్గరే వంట సిద్ధం చేసుకుని, శుక్రవారం ఉదయం వ్యాన్‌లో బయలుదేరి వెళ్ళారు. అక్కడ సముద్రంలో స్నానం చేస్తుండగా పెను అల తాకిడికి మిత్రులు కకావికలయ్యారు. వారిలో ఏడుగురు ప్రాణాలతో బయటపడగా, నలుగురు గల్లంతయ్యారు.

జాలా కిషోర్(26), తేజ(19), అమల్‌రాజా(19), నితిన్ (19), గౌతమ్, సాగర్, మోహన్, తేజ, సునీల్, రామరాజు, మురళి వీరంతా రామాపురం సముద్రం వద్దకు వ్యాన్‌లో శుక్రవారం మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో వచ్చారు. అరగంట పాటు భోజనం చేశారు. 2:30కు సముద్రంలో దిగారు. ఒక్కసారిగా కెరటాల ఉధృతి పెరిగి వాటి తాకిడికి కొట్టుకుపోయారు. వారిలో ఏడుగురు బయటకు రాగా కిషోర్, తేజ, నితిన్, అమల్‌రాజా గల్లంతయ్యారు. దీంతో బయటకు వచ్చిన వారు బిగ్గరగా కేకలు వేయగా మెరైన్, రూరల్ పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. అయితే కొద్దిసేపటికే తేజ, కిషోర్ మృతదేహాలు ఒడ్డుకు కొట్టుకురాగా, నితిన్, అమల్‌రాజా జాడ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఘటనపై ఈపూరుపాలెం పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతదేహాలను హోంమంత్రి వంగలపూడి అనిత పరిశీలించారు. ఘటన ఎలా జరిగిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాయంత్రానికల్లా వచ్చేస్తామని చెప్పి వెళ్ళిన కుమారులు కానరాని లోకాలు తరలిపోయారు.. అంటూ రోదిస్తున్న తల్లిదండ్రులను ఓదా ర్చడం ఎవ్వరివల్ల కావడంలేదు. ఈ ఘటనతో దుగ్గిరాలలో తీవ్ర విషాదం అలముకుంది.

సహాయక చర్యలు చేపట్టండి..

ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

ప్రమాద సమాచారం తెలుసుకున్న దెందులూరు శాసన సభ్యుడు చింతమనేని ప్రభాకర్, బాపట్ల జిల్లా పోలీస్ అధికారులతో సహాయక చర్యలపై ఆరా తీశారు. తక్షణం సహాయక చర్యలను మరింత ముమ్మరం చేసి గల్లంతైన యువకుల ఆచూకీ కనుగొనాలని పోలీసులకు సూచించారు. బాధిత కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



జూలై 1 నుంచి డయేరియా నియంత్రణపై అవగాహన

- కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్

ఏలూరు సిటీ, జూన్ 21 : డయేరియా నియంత్రణపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు జూలై 1వ తేదీ నుంచి ఆగస్టు 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్ తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం అతిసార కేసుల వ్యాప్తి (స్టాప్ డయేరియా క్యాంపెయిన్) నియంత్రణ ప్రధాన అంశంగా జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జూలై 1నుంచి ఆగస్టు 31వతేదీ వరకు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ విస్తృతంగా చేపట్టేందుకు జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ఎక్కడా అతిసార కేసులు వ్యాప్తి చెందకుండా ముందస్తుగానే పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ, ఆర్‌డబ్ల్యూస్, పంచాయతీరాజ్ తదితర శాఖల సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. గతంలో అతిసార కేసులు నమోదైన ప్రాంతాలపై ప్రధాన దృష్టి సారించాలన్నారు. కాచిన నీరు తాగేలా సూచనలు చేయాలన్నారు. స్కూల్స్, వసతి గృహాల్లో వాటర్ ట్యాంకులను శుభ్రపరచాలన్నారు. తొలుత రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ అతిసార వ్యాప్తి నియంత్రణకు పటిష్టమైన కార్యాచరణ క్షేత్ర స్థాయిలో అమలు చేయాలన్నారు. సీఎస్‌తో పాటు సమావేశంలో పాల్గొన్న ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు యంటి కృష్ణబాబు, అనిల్‌కుమార్ సింఘాల్, ముఖ్య కార్యదర్శులు శశిభూషణ్‌కుమార్, జయలక్ష్మి పలు సూచనలు, మార్గదర్శకాలను అందజేశారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డా. ఎస్.శర్మిష్ఠ, డీసీహెచ్ఎస్ పాల్ సతీష్ కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ సత్యనారాయణ, నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్.వెంకటకృష్ణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ నాగేశ్వరరావు, డీఎల్‌పీవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం ఉమ్మడి పశ్చిమ జిల్లా అంతటా వివిధ పాఠశాలల్లో, కార్యా లయాల్లో ఘనంగా నిర్వహించారు. భీమవరం భారతీయ విద్యా భవన్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు, మానసిక ఆరోగ్యాన్ని పొందవచ్చన్నారు. ఎంపీతో పాటు పశ్చిమ గోదావరి కలెక్టర్ సుమిత్ కుమార్ తదితరులు పాల్గొని యోగసనాలు వేశారు.

ఆ ట్రాక్టర్లను ఆర్బీకేల దగ్గర ఉంచండి..

- లబ్ధిదారులకు సూచించిన జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ బాషా

పెదవేగి, జూన్ 21 : రైతు సేవా కేంద్రాల ద్వారా తీసుకున్న ట్రాక్టర్లు, అనుబంధ వ్యవసాయ యంత్ర పరికరాలను రైతులకు అందుబాటులో ఉండేలా సంబంధిత రైతు భరోసా కేంద్రం (ఆర్బీకే)లో అందుబాటులో ఉంచాలని జిల్లా వ్యవసాయాధికారి షేక్ హబీబ్ బాషా చెప్పారు. సబ్సిడీపై పేద రైతులకు అందాల్సిన ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్ర పరికరాలు వైసీపీ నాయకులు పక్కదారి పట్టించారన్న ఆరోపణల నేపథ్యంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ఆదేశాల మేరకు నియోజక వర్గంలో మంజూరు చేసిన 62 ట్రాక్టర్లు, ఇతర అనుబంధ పరికరాలను అయా మండల పరిషత్ కార్యాలయాల వద్దకు తీసు కొచ్చేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యం లోనే కస్టమర్ హైరింగ్ సెంటర్ (సీహెచ్‌సీ)ల ద్వారా ప్రభుత్వ ఆర్థిక సాయంతో పొంది, పెదవేగి మండల పరిషత్ కార్యాలయం దగ్గర ఉంచిన ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ అనుబంధ యంత్ర పరికరాలను హబీబ్ బాషా శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ట్రాక్టర్లు, అనుబంధ యంత్రపరికరాలపై ప్రభుత్వ ఆర్థిక సాయంతో పొందినవి అని రాయించి, వాటిని రైతుల సేవలకోసం గ్రామంలోని ఆర్బీకేల దగ్గర అందుబాటులో ఉంచుతామన్నారు. అవసరమైన రైతులు కొంత రుసుమం చెల్లించి వినియోగించుకోవాలని సూచించారు. పెదవేగి మండలంలో 28 ట్రాక్టర్లు, ఇతర యంత్ర పరికరాలను 40శాతం రాయితీపై అందించగా, దెందులూరు నియోజక వర్గంలోని నాలుగు మండలాల్లో కలిపి మొత్తం 62 ట్రాక్టర్లు, ఇతర అనుబంధ పరికరాలను అందించినట్టు వివరించారు. ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘిస్తే వారిపై చట్ట ప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకుడు బాలాజీకుమార్, పెదవేగి మండల వ్యవసాయాధికారిణి ఎం.ప్రియాంక, ఆర్బీకే సిబ్బంది ఉన్నారు.



ట్రాక్టర్లను తనిఖీ చేస్తున్న జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ బాషా






ఏలూరులో జిల్లా జడ్జి, న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది యోగా.. భీమడోలు కోర్టు ఆవరణలో జడ్జి రిషిక్ ఆదిత్య యోగాసనాలు.. క్షత్రం హైస్కూల్లో విద్యార్థుల యోగాసనాలు.. ఏలూరు యోగా దినోత్సవంలో మాట్లాడుతున్న ఏలూరు జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాసవిశ్వనాథ్



వట్లూరు టీటీడీసీ కేంద్రంలో యోగా




భీమవరం యోగా కార్యక్రమంలో కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ అజిత... ఏపీ నిట్‌లో విద్యార్థులు, ఆచార్యుల యోగాసనాలు



రోప్‌పై వేలాడుతున్న విద్యార్థిని



ఏలూరులో యోగా గురువు

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ

ఉమ్మడి పశ్చిమ జిల్లాలో ఉత్సాహంగా యోగా దినోత్సవం

భీమవరంటౌన్, జూన్ 21 : యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. శుక్రవారం పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలోని భారతీయ విద్యా భవన్ పాఠశాలలో పదో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా 'స్వయం, సమాజం కోసం యోగా' అనే థీమ్‌తో ఈ ఏడాది నిర్వహించిన యోగా డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన విచ్చేసి మాట్లాడారు. మన ప్రాచీన సంస్కృతిలో యోగా ఒక భాగమని, ప్రస్తుత మన జీవన విధానంలో మార్పులు వచ్చాయని, మన ప్రాచీన జీవన విధానాన్ని తిరిగి స్వీకరించాలని తెలిపారు. అద్భుత ఫలితాలను ఇచ్చే యోగా ఇప్పుడు విశ్వవ్యాపితం అయిందన్నారు. 2014లో భారత ప్రధానిగా మోదీ పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకునేందుకు ఆయన కృషి చేశారన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ అజిత వేజెండ్ల మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగా చేయాలన్నారు. తొలుత కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ, కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ అజిత వేజెండ్ల, జేసీ సీవీ ప్రవీణ్ ఆదిత్య ఇతర అధికారులు, విద్యార్థులతో కలిసి స్వయంగా యోగా చేశారు. అనంతరం పాఠశాల యాజమాన్యం వారిని సత్కరించింది. డీఆర్‌వో జె.ఉదయ భాస్కరరావు, జిల్లా అదనపు ఎస్పీలు భీమారావు, ఏటీవీ రవికుమార్, భారతీయ విద్యా భవన్ సెక్రటరీ యూకే విశ్వనాథ రాజు, వైస్ చైర్మన్ బీహెచ్ అచ్యుత రామరాజు తదితరులు పాల్గొన్నారు.



ఏలూరులో..

ఆరోగ్య పరిరక్షణకు యోగా సరైన మార్గం

ఏలూరు క్రైం : మానసిక ఒత్తిడిని అధిగమించడానికి, ఆరోగ్య పరిరక్షణకు యోగా సరైన మార్గమని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తమకుమార్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏలూరు జిల్లా కోర్టు ఆవరణలోని జిల్లా న్యాయసేవాధికార సంస్థ భవనంలో శుక్రవారం ఉదయం యోగా శిక్షణ కార్యక్రమంలో న్యాయమూ ర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కనీసం ఒక గంట జ్ఞానం, యోగా చేయడం ద్వారా మానసిక, శారీరక రుగ్మతలను నిర్మూలించవచ్చని సూచించారు. ఐదో అదనపు జిల్లా జడ్జి జి. రాజేశ్వరి, పోక్సో జడ్జి ఎస్.ఉమాసునంద, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఐ. శ్రీనివాసమూర్తి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కేకేవీ బులికృష్ణ, ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

యోగా.. పరిచయం ఘనత భారత్ దే

తాడేపల్లిగూడెం అర్బన్ : యోగాను ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత భారతదేశానిదే నని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్‌శంకర్‌రెడ్డి అన్నారు. సంస్థలోని ఎడ్యుకేషన్ శాఖ ఆధ్వర్యంలో ఏపీ నిట్ ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. యోగా శిక్షకులు డాక్టర్ శ్రీనివాస్, సంధ్యారాణి విద్యార్థులు, ఆచార్యులతో యోగాసనాలు వేయించారు. డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డాక్టర్ జీబీ వీరేష్‌కుమార్, అసోసియేట్ డీన్ డాక్టర్ కిరణ్‌తీపర్తి, ఆచార్యులు డాక్టర్ వి.సందీప్, డాక్టర్ రాముడు, డాక్టర్ కిరణ్‌కుమార్, డాక్టర్ యువరాజ్, డాక్టర్ జగన్మోహన్‌రావు పాల్గొన్నారు

విద్యార్థుల యోగాసనాలు

భీమవరం అర్బన్, జూన్ 21: భీమవరం చింతలపాటి బాపిరాజు మెమోరియల్ హైస్కూల్ ఆవరణలో హైస్కూల్ విద్యార్థులు, డీఎన్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలసి పోల్, రోప్‌పై యోగాస నాలు వేశారు. పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు పీసీ శేఖర్‌రాజు, డీవీ రామభద్రరాజు ఆధ్వర్యంలో యోగాసనాలు పాఠశాల హెచ్ఎం బి.శీనివాస రావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.శివాజీరాజు, బీఈడీ కాలేజీ ప్రిన్సి పాల్ జె.షకీలా తదితరులు పాలొన్నారు.





భీమవరం బాపిరాజు హైస్కూలులో పోల్‌పై విద్యార్థుల యోగాసనాలు

హైకోర్టు జడ్జిలు.. నేడు ఏలూరు రాక

ఏలూరు క్రైం, జూన్ 21 : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పోర్టుపోలియో జడ్జి, హైకోర్టు జడ్జి జస్టిస్ కృష్ణమోహన్, హైకోర్టు రిటైర్డ్ జడ్జి ఏవీ శేషసాయి శనివారం ఉదయం ఏలూరు రానున్నారు. తొలుత రెవెన్యూ గెస్ట్‌హౌస్‌కు చేరుకుని అనంతరం న్యాయాధికారులతో కలెక్టరేట్‌లోని గోదావరి కాన్ఫరెన్సు హాలులో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు.

మల్టీ టాస్కు స్కేటింగ్‌లో చిన్నారి ప్రపంచ రికార్డు



పోటీని ప్రారంభిస్తున్న కలగర వెంకటకృష్ణ

తణుకు, జూన్ 21 : మల్టీ టాస్క్ రోడ్డు స్కేటింగ్‌లో ఏడేళ్ళ చిన్నారి ప్రపంచ రికార్డు సాధించింది. శుక్రవారం తణుకు జాతీయ రహదారిపై 18 కిలోమీటర్ల మేర మల్టీ టాస్కులతో జరిగే పోటీలను టీడీపీ పట్టణ అధ్యక్షుడు కలగర వెంకట కృష్ణ, బసవా రామకృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. తణుకు స్కేటింగ్ అకాడమీలో శిక్షణ పొందిన అలంపురానికి చెందిన ఎం.ధన్విక అనే ఏడేళ్ళ చిన్నారి ఘనత సాధించింది. మల్టీ టాస్కులలో రెండు కిలోమీటర్లు తలమీద కుండలో ఫైర్, బ్లైండ్ పోల్డ్‌తో కుండ, కర్రసాము, రింగ్ విత్ కుండ, బ్యాక్ స్కేటింగ్, ఒకచేత్తో స్టిక్, ఒకచేత్తో కుండ, ఫ్లాగ్ క్యారీ, రోల్ బాల్ వంటి వాటిలో రికార్డు సాధించారు. జీనియస్ బుక్ ఆఫ్ రికార్డు, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు ఇంటర్నేషనల్ ప్రతినిధులు ప్రపంచరికార్డులో పొందుపర్చారు. అనంతరం చిన్నారి ధన్వికను ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అభినందించారు.

వరకట్నం వేధింపులపై కేసు నమోదు

ఏలూరు క్రైం, జూన్ 21 : వివాహ సమయంలో ఇచ్చిన కట్నం చాలలేదంటూ అదనపు కట్నం తీసుకురావాలని భర్త, అత్తింటి వారు వేధింపులకు గురి చేయ డంతో బాధితురాలు ఏలూరు త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏలూరు సమీపంలోని సత్రంపాడు హౌసింగ్ బోర్డు కాలనీలో నివాసం ఉంటున్న ఎంఎం మనోజకు పదకొండేళ్ల క్రితం ఏలూరు ఆర్డీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెం ట్‌గా పనిచేస్తున్న శ్రీనివాసరావుతో వివాహమైంది. వివాహ సమయంలో ఇచ్చిన కట్నంచాలలేదని అదనంగా మరో ఐదు లక్షల రూపాయలు తీసుకురావాలని భర్త వేధిస్తున్నాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు శ్రీనివాసరావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండు గడ్డి వాములు దగ్ధం

పాలకొల్లు రూరల్, జూన్ 21 : మండలంలోని రెండు గ్రామాల్లో గురువారం రాత్రి పది ఎకరాల గడ్డి వాములు దగ్ధమయ్యాయి. వడ్లవానిపాలెం, నాగరాజు పేట గ్రామాల్లోని రైతులు వడ్లవానిపాలెం శివారు గొల్లవానిచెరువు గ్రామస్థుడు ఉప్పలపాటి రాజేష్‌కు చెందిన పది ఎకరాల గడ్డి వాము, నాగరాజుపేటలోలోని కేఎస్ రాజుకు చెందిన పది ఎకరాల గడ్డివామును గుర్తు తెలియని వ్యక్తులు కా ల్చి వేసినట్టు భావిస్తున్నారు. పాలకొల్లు, నరసాపురం ఫైర్ ఆఫీసర్లు వైవీ జానకీ రామ్, కె.భాస్కరరావు సిబ్బందితో వచ్చి మంటలను అదుపు చేసినప్పటికీ పూర్తిగా కాలిపోయాయి. సుమారు రూ.80 వేలు ఆస్తి నష్టం జరిగి ఉంటుందని ఫైర్ ఆఫీ సర్లు తెలిపారు. ఈ విషయమై ఏవిధమైన ఫిర్యాదులు అందలేదని పోలీసులు తెలిపారు.

చంద్రబాబు హయాంలో పంచాయతీలకు స్వర్ణయుగం



సమావేశంలో మాట్లాడుతున్న చాంబర్ అధ్యక్షుడు కదలి గోపాలరావు

ఏలూరు రూరల్, జూన్ 21 : చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతో ఇక రాష్ట్రంలోని పంచాయతీలకు స్వర్ణయుగమేనని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పంచాయతీ చాంబర్ అధ్యక్షుడు కదలి గోపాలరావు అన్నారు. ఏలూరులో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పంచాయతీరాజ్ వ్యవస్థను జగన్‌మోహన్‌రెడ్డి విధ్వంసం చేశారని, సర్పంచ్ లను ఉత్సవ విగ్రహాలుగా మార్చి వేల కోట్ల రూపాయలను దారి మళ్లించా రని ఆరోపించారు. పంచాయతీలకు ఒక్కరూపాయి కూడా నిధులు కేటాయించలేదని, 14-15 ఆర్థిక సంఘాల ద్వారా పంచాయతీలకు విడుదల చేసిన దాదాపు రూ.8,669 కోట్లు నిధులు దారి మళ్ళించిందని ఆరోపించారు. పంచాయతీలకు ఇవ్వాల్సిన వేలకోట్లు నిధులకు కూడా ఎగనామం పెట్టిందని, సర్పంచ్‌ల ద్వారా పనులు చేయించి గ్రామాభివృద్ధికి తోడ్పాడాల్సిన రూ.36వేల కోట్లను నరేగ నిధులను దారి మళ్లించిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సర్పంచ్‌లకు చంద్రబాబు ఇచ్చిన సర్వాధికా టరాలు అందజేస్తామని చెప్పిన మాట నిలబెట్టుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి వచ్చే ఆర్థిక సంఘం నిధులను పంచాయతీలకే కేటాయిస్తామని, పెండింగ్‌బిల్లులు వడ్డీతో సహా చెల్లిస్తామని, ఇటీవల జరిగిన సర్పంచ్‌ల సదస్సులో చంద్రబాబు అభయమిచ్చారని పేర్కొన్నారు. ఫైనాన్స్ కమిషన్ ఏర్పాటుచేసి రాష్ట్రబడ్జెట్‌లో కనీసం ఐదుశాతం నిధులు పంచాయతీలకు కేటాయిస్తామని, సర్పంచ్‌లు, ఎంపీటీసీ లకు రూ.10వేలు గౌరవవేతనం అందజేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చార న్నారు. గ్రామాల్లో సర్పంచ్‌లే కీలక భూమిక పోషించేలా ప్రత్యేక చర్యలు చేపట్టేలా పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్‌కల్యాణ్‌ను కలిసి కోరతామని స్పష్టం చేశారు. గౌరవ అధ్యక్షుడు పిల్లి వెంకటసత్యరాజు, సర్పంచ్‌ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి సత్యనారాయణ, ఆర్.లక్ష్మీసునీల, సర్పంచ్ లు దిడ్లా అలకనంద, జి.లక్ష్మిశ్రీనివాస్, పడాల దుర్గాభవానీ పాల్గొన్నారు.

క్రైం సమాచారం

బస్సు టైర్ కిందపడి మోటారు సైక్లిస్టు మృతి

నరసాపురం, జూన్ 21: పట్టణంలోని బస్టాండ్ సమీపంలో శుక్రవారం ఆర్టీసీ బస్సు వెనుక టైర్ కింద పడి మోటారు సైక్లిస్ట్ బి.రాజ్‌కుమార్(40) మృతి చెందాడు. పాలకొల్లు రోడ్ నుంచి బైక్‌పై వస్తూ ముందు వెళుతున్న బస్సును ఓవర్‌టేక్ చేస్తుండగా ప్రమాదం జరిగింది. వెనుక టైర్ కింద పడడంతో తలకు తీవ్ర గాయమైంది. సమాచారం తెలుసుకున్న 108 సిబ్బంది ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్టు ధ్రువీకరించారు. బైక్ వెనుక కూర్చున్న వ్యక్తి స్వల్పగాయాలతో బయటప డ్డాడు. మృతుడు మొగల్తూరు గ్రామానికి చెందిన వాడిగా గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ స్వామి తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులు ప్రమాదం జరిగిన ప్రదేశంలో కుటుంబానికి న్యాయం చేయాలని ఆందోళన చేశారు. దీంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఆర్టీసీ అధికారులు, పోలీసులు చర్చలు జరపడంతో ఆందోళన విరమించారు.

ట్రాక్టర్ ప్రమాదంలో బిహార్ కూలీ మృతి

టి.నరసాపురం, జూన్ 21 : ట్రాక్టర్ ప్రమాదంలో బిహార్ నుంచి వలసవచ్చిన కూలీ మృతి చెందినట్టు ఎస్ఐ డి.దుర్గామహేశ్వరరావు తెలిపారు. బిహార్ రాష్ట్రం జమ్ము జిల్లా బహరాంబసికింద్ర మండలం ముబార్కపూర్‌కు చెందిన సరేన్ మంజి (29) మరికొందరు కూలీలు కలిసి ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే పనుల నిమిత్తం మండలంలోని ఏపీగుంట గ్రామం వచ్చారు. ఏపీగుంట క్యాంప్‌లో ఉంటూ రోడ్డు పనులు చేస్తున్నాడు. ఈ క్రమంలో ఈనెల 20న మండలంలోని వెంకటాపురం సమీపంలో ట్రాక్టర్‌పై సిమెంట్ రాళ్ళు లోడు చేసుకుని తోటి కూలీలతో వెళుతుండగా ట్రాక్టర్ డ్రైవర్ అతివేగంతో నడపడంతో అదుపుతప్పి సరేన్ మంజి కిందపడగా అతడిపై సిమెంట్ రాళ్లు పడి తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి, అక్కడి నుంచి చింతలపూడి ప్రభుత్వాసుపత్రికి అంబులెన్స్‌లో తీసుకువెళుతుండగా మార్గ మధ్యలో మృతిచెందినట్లు మృతుడి బంధువు మెంగల్ మంజి ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

లింగపాలెం, జూన్ 21: నిద్రిస్తున్న మహిళ మెడలో బంగారపు గొలుసు చోరీ జరిగిన ఘటన ధర్మాజీగూడెంలో జరిగింది. ఎస్ఐ పి.చెన్నారావు తెలిపిన వివరాలివి.. గ్రామంలోని మాస్టర్ టీపాయింట్‌లో కటారి సాయిదుర్గ అనే మహిళ కుటుంబసభ్యులతో కలిసి ఉంటుంది. గురువారం రాత్రి షాపులో నిద్రిస్తుండగా తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తి ఆమె మెడలోని మూడున్నర కాసుల బంగారు గొలుసు లాక్కెళ్లినట్టు తెలిపారు. ఈమేరకు బాధిత మహిళ ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఎంబీఏ విద్యార్థిని మృతి



గీతావాణి (ఫైల్)

పెనుమంట్ర, జూన్ 21 : పెనుమంట్ర మండలం నెగ్గిపూడి లాకుల వద్ద శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో పెనుగొండ కాలేజీలో ఎంబీఏ ఫైనలియర్ విద్యార్థిని దేవగానుగుల గీతావాణి(23) అక్కడికక్కడే మృతి చెందారు. పెనుమంట్ర పోలీసులు తెలిపిన వివరాలివి.. తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం వేలివెన్నుకి చెందిన గీతావాణి పెనుగొండ ఎస్‌వీకేపీ కాలేజీలో ఎంబీఏ చదువుతుంది. పరీక్షల నిమిత్తం పుట్టినిల్లు అయిన మార్టేరు శివారు శివరావుపేట నుంచి పరీక్షలు రాసేందుకు పెనుగొండ కాలేజీకి స్కూటీపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను తప్పించబోయి లారీని ఢీకొంది. ఈ ఘటనపై స్థానిక వీఆర్వో ఫిర్యాదు మేరకు పెనుమంట్ర ఏఎస్ఐ వేంద్ర వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించామని తెలిపారు.

● వివాహమై రెండేళ్లు అయినప్పటికీ చదువుపై ఉన్న మక్కువతో ఎంబీఏ పూర్తి చేస్తానని భర్తను ఒప్పించి పెనుగొండ కళాశాలలో చదువుతుంది. పరీక్షలకు పుట్టింటి నుంచి వెళ్తానని చెప్పి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగిందని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు.

మోటారు సైకిళ్ల దొంగ అరెస్టు

» రూ.2.80 లక్షల విలువైన రెండు బైక్‌ల స్వాధీనం

ఏలూరు క్రైం, జూన్ 21 : మోటారు సైకిళ్ళ దొంగతనాలకు పాల్పడుతున్న ఓ యువకుడిని ఏలూరు వన్‌టౌన్ ఎస్ఐ పి.నవీన్‌కు మార్ వారి సిబ్బంది కలిసి శుక్రవారం సాయంత్రం అరెస్టు చేశారు. ఏలూరు వన్‌టౌన్‌లోని గాంధీ మైదానం గవర్నమెంటు మద్యంషాపు వద్ద ఒక యువకుడు నంబర్‌లేని పల్సర్‌బైక్‌తో అనుమానాస్పదంగా ఉండడంతో ఎస్ఐ వారి టీమ్ అయిన హెడ్‌కానిస్టేబుల్ ఎ.అప్పన్న, కానిస్టేబుల్ కె. శ్రీనివాసరావు ఆ యువకుడిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. ఆ యువకుడు ఏలూరు సమీపంలోని శనివారపుపేట మసీదు దగ్గర నివాసం ఉంటున్న షేక్ ఆదిల్‌గా గుర్తించారు. ఇటీవల ఏలూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో అపహరణకు గురైన పల్సర్ మోటారు సైకిల్‌గా అతడి వద్ద ఉన్న మోటారు సైకిల్‌ను గుర్తించారు. అతడిని విచారించగా ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేటీఎం డూక్ మోటారు సైకిల్ కూడా అపహరించినట్టు విచారణలో వెల్లడైంది. ఆ రెండు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రెండు లక్షల 80 వేలు రూపాయలు ఉంటుందని అంచనా వేశారు. అతడిని అరెస్టు చేశారు. నిందితుడిని అరెస్టు చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ మేరీ ప్రశాంతి అభినందించారు.



శ్రీవారి ఆలయ మెట్లకు పూజలు

శ్రీవారి ఆలయ మెట్లకు తెలుగు మహిళల పూజలు

ద్వారకాతిరుమల, జూన్ 21: రావణరాజ్యం పోయి చంద్రన్న సారథ్యంలో రామరాజ్యం ఏర్పడినందుకు జడ్పీటీసీ మాజీ సభ్యురాలు మొగతడకల లక్ష్మీరమణి ఆధ్వర్యంలో మండలంలోని తెలుగు మహిళలు శ్రీవారి ఆలయ మెట్ల పూజ జరిపి మొక్కుబడులు తీర్చుకున్నారు. ప్రతీ మెట్టుకు పసుపు కుంకుమలను అద్ది పూజించి కొబ్బరికాయలు కొట్టారు. ఆలయంలో స్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. అనంతరం ఆలయంలో విష్ణు సహస్రనామ పారాయణ నిర్వహించారు. తెలుగు మహిళలు రాజుపాలెం సర్పంచ్ దేవరపల్లి నర్సమాదేవి, మాజీ ఎంపీటీసీ లంకా సీత, ఎంపీటీసీ కొయ్యలమూడి సరిత, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లాకు సత్కారం



పల్లాకు శ్రీవారి ప్రసాదాలను అందిస్తున్న నేతలు

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌యాదవ్‌ను ద్వారకాతిరుమల పార్టీ నేతలు పలువురు శుక్రవా రం కలసి సత్కరించారు. విజయవాడలోని ఓ అతిథిగృహం వద్ద ఆయనను పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కూరాకుల బుజ్జి యాదవ్, వాణిజ్యవిభాగ నేత ఇమ్మడి రత్నాజీ, రేపూరి వెంకటేశ్వర రావు, కొలకులూరి రవి తదితరులు కలసి శ్రీవారి శేషవస్త్రాన్ని కప్పి, ప్రసాదాలను అందించా రు. అనంతరం ఆయనకు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

మండల ప్రజా పరిషత్ కార్యాలయము, నరసాపురం

ఆ.క.నెం. AO/13/2024 | తేది:21.06.2024

మాధవాయిపాలెం ఫెర్రి టెండరు కమ్ బహిరంగ వేలము ప్రకటన

ది.08.07.2024 సోమవారం మధ్యాహ్నం గం.02.00లకు నరసాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు నరసాపురం మండలం ప్రజా పరిషత్ అధీనములో గల మాధవాయిపాలెం ఫెర్రి 2024-2025 ఆర్థిక సంవత్సరము అనగా 15.07.2024 నుండి 31.03.2025 వరకు టోల్లు వసూలు చేసుకొనుటకు సీల్డు టెండరుతో కూడిన బహిరంగ వేలము నిర్వహించబడును. ఆసక్తి గల కాంట్రాక్టర్లు పాల్గొనవలసినదిగా కోరడమైనది. వేలం వివరముల సంగ్రహము

1.ఫెర్రి వివరము	: మాధవాయిపాలెం ఫెర్రి నరసాపురం మండలం, పశ్చిమగోదావరిజిల్లా
2.టోల్లు వసూలు చేయు కాలము	: 2024-2025 ఆర్థిక సంవత్సరమునకు(15.07.2024) నుండి 31.03.2025 వరకు)
3.ప్రారంభ పాట మొత్తము	: రూ.3,61,00,000/-(2024-2025 ఆర్థిక సంవత్సరము మొత్తమునకు)
4.డిపాజిట్టు	: రూ.36,10,000/- కాగా (15.07.2024 నుండి 31.03.2025 వరకు) రూ 25,61,614/- చెల్లించవలెను.
5.పాట సొమ్ము చెల్లించు విధానము	: సమాన వాయిదాలలో చెల్లించు పద్ధతి (డిపాజిట్ సొమ్ము కలపకుండా మరియు రెండు నెలల సొమ్ము అడ్వాన్సుగా చెల్లించి)
6. సాల్వెన్సీ మొత్తము	: రూ.3,61,00,000/-లలో (15.07.2024 నుండి 31.03.2025 వరకు) రూ.2,56,16,136/- లకు సమర్పించవలెను.
7.ఎ) టెండరు షెడ్యూలు ఖరీదు	: రూ. 2000/-
బి) సేల్స్ టాక్సు	: రూ. 240/-
సి) షెడ్యూలు ఖరీదు చెల్లించవలసిన విధానము	: మండల ప్రజా పరిషత్ మాధవాయిపాలెం రేవు అక్కౌంట్ నరసాపురం పద్దునకు చలనా ద్వారా జమ చేయవలెను (లేదా) మండల పరిషత్ అభివృద్ధి అధికారి నరసాపురం వారి పేరున తీసిన డ్రాఫ్ట్
8) టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తు చేసుకొనుటకు ఆఖరు తేది	: 02.07.2024 మంగళవారం సాయంత్రం గం.5.00ల వరకు
9) ధృవ పత్రములు స్వీకరించుట, EMD స్వీకరించుట మరియు Entry Passలు జారీచేయుటకు ఆఖరు తేది	: 06.07.2024 శనివారం సాయంత్రం గం.5.00ల వరకు
10) సీల్డు టెండర్లు స్వీకరించు తేది మరియు సమయం	: 08.07.2024 సోమవారం మధ్యాహ్నం గం.02.00లకు వరకు
11) బహిరంగ వేలము తేది మరియు సమయము	: 08.07.2024 సోమవారం మధ్యాహ్నం గం.02.00ల నుండి
12) సీల్డు టెండర్లు తెరచు తేది మరియు సమయము	: 08.07.2024న జరుగు బహిరంగ వేలము తదుపరి టెండర్లు తెరవబడును.
13) టెండర్ల తెరచుట- బహిరంగ వేలము జరుగు స్థలము	: మండల ప్రజా పరిషత్ కార్యాలయము, నరసాపురం
14) వేలం నిర్వహించు అధికారి	: మండల పరిషత్ అభివృద్ధి అధికారి,లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని నిర్వహించబడును.

ఏ కారణంచేతనైన పాటను వాయిదా వేయుటకు మరియు రద్దు చేయుటకు నోటీసు జారీచేయు వారికి పూర్తి అధికారం కలదని తెలియజేయడమైనది. టెండరు షరతులు ఇతర వివరములకు నరసాపురం మండలం ప్రజా పరిషత్ కార్యాలయము నందు అన్ని పని దినముల యందు సంప్రదించవచ్చును. ఫోన్ నెంబరు : 9666290336, 9493742441

నరసాపురం 21.06.2024 | మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల ప్రజా పరిషత్ నరసాపురం

ఎమ్మెల్యే బడేటి చంటికి ఘన స్వాగతం


ర్యాలీగా వస్తున్న ఎమ్మెల్యే బడేటి చంటి

ఏలూరు టూటౌన్, జూన్ 21: ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం అనంతరం ఏలూరు వచ్చిన బడేటి రాధాకృష్ణయ్య (చంటి)కి ఘనస్వాగతం లభించింది. టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు శుక్రవారం స్వాగతం పలికారు. సత్రంపాడు అంబికాదేవి ఆలయం వద్ద నుంచి భారీ విజయోత్సవ ర్యాలీ ప్రారంభమైంది. ప్రజలకు అభివాదం చేస్తూ చంటి ముందుకుసాగారు. పవర్‌పేట బడేటి క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. 3వ డివిజన్‌లో మహిళలు ఎమ్మెల్యేకి స్వాగతం పలికారు. రెడ్డి అప్పలనాయుడు, చోడే వెంకటరత్నం, బెల్లంకొండ కిషోర్, పూజారి నిరంజన్, మారం హనుమంతరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, డివిజన్ ఇన్‌ఛార్జ్‌లు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతమనేని అభిమానుల సంబరాలు

ఏలూరు రూరల్: దెందులూరు ఎమ్మెల్యేగా చింతమనేని ప్రభాకర్ మూడో సారి అసెంబ్లీలో అడుగుపెట్టిన సందర్భంగా ఏలూరు రూరల్ మండలం శ్రీపర్రులో టీడీపీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం బాణసంచా పేల్చారు. సైదుగోవర్ధన్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు.

ఎమ్మెల్యే రోషన్‌కుమార్‌ను అభినందించిన నేతలు


రోషన్‌కుమార్‌ను అభినందిస్తున్న నేతలు

లింగపాలెం, జూన్ 21: ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన సొంగా రోషన్‌కుమార్‌ను స్థానిక నేతలు అభినందించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కూటమి నేతలు, కార్యకర్తలు బాణసంచా కాల్చి సంతోషం వ్యక్తం చేశారు. గరిమెళ్ళ చలపతి రావు మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గం నుంచి గెలిచిన రోషన్‌కుమార్, నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో తీసుకువెళతారని ఆకాంక్షించారు. తాతిన రాధా కృష్ణ, పాతూరి మురళీ, బొల్లిన పుల్లారావు, నెక్కళపు గంగాధర్‌రావు, మోరంపూడి మల్లికార్జునరావు, ముసునూరి రాము, గారపాటి బుజ్జియ్య పాల్గొన్నారు.

● చింతలపూడి: అసెంబ్లీలో సొంగా రోషన్‌కుమార్ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా స్థానిక బోసుబొమ్మ సెంటర్లో ఆయన అభిమానులు, కార్యకర్తలు, నాయకులు బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. పక్కాల వెంకటేశ్వరరావు, తాటి అప్పారావు, కొత్తపూడి శేషగిరి, భూషణం, నత్తా రవి తదితరులు పాల్గొన్నారు.

● కామవరపుకోట: ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్‌కు మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ పుష్పగుచ్ఛాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులైన పల్లా శ్రీనివాసరావును మురళీ కలుసుకుని అభినందించి శుభాకాంక్షలు తెలియచేశారు. అవమానించబడిన అసెంబ్లీలో చంద్రబాబు గౌరవంగా అడుగు పెట్టారని ఘంటా సుధీర్‌బాబు అన్నారు.

చిన వెంకన్నకు మొక్కు తీర్చుకున్న టీడీపీ అభిమానులు

చింతలపూడి, జూన్ 21: చింతలపూడి మండలం సీతానగరం గ్రామం టీడీపీకి చెందిన చంద్రబాబు అభిమానులు కాలినడకన శుక్రవారం ద్వారకాతిరుమల చిన వెంకన్న దర్శనం చేసుకుని మొక్కు తీర్చుకున్నారు. చంద్రబాబు అధికారంలోకి రావాలని, ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయాలని కోరుకున్నారు. దీనితో మొక్కును తీర్చుకున్నామని చంద్రబాబు అభిమానులు, టీడీపీ నాయకులు కక్కిరాల నాగేశ్వరరావు, ముత్తా శేఖర్ తెలిపారు. 30మంది మహిళలు, పురుషులు కాలినడకన వెళ్లి మొక్కు తీర్చుకున్నారు.

● ద్వారకాతిరుమల: టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతో టీడీపీ కార్యకర్తలు శ్రీవారి క్షేత్రానికి పాదయాత్రగా చేరుకున్నారు. మండలంలోని సూర్యచంద్రరావుపేట, గొల్లగూడెం, పరిసర గ్రామాల నుంచి కార్యకర్తలు పాదయాత్రగా ద్వారకాతిరుమల క్షేత్రానికి వచ్చి స్వామి, అమ్మవార్లను దర్శించి మొక్కుబడులు తీర్చుకున్నారు.

చంద్రబాబు ముఖ్యమంత్రిగా గౌరవ సభ

జంగారెడ్డిగూడెం, జూన్ 21: కౌరవ సభ నుంచి ప్రతిపక్ష నేతగా బయటకు వెళ్లిన నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా గౌరవ సభలో అడుగు పెట్టడం సంతోషాన్నిచ్చిందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రం అద్భుతమైన ప్రగతిని సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. చింతలపూడి ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన సొంగా రోషన్ కుమార్‌కు శేషు అభినందనలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు.

ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రమాణ స్వీకారంతో సందడి


కేక్ కట్ చేస్తున్న జనసేన నాయకులు

పోలవరం, జూన్ 21: పోలవరం ఎమ్మెల్యేగా చిర్రి బాలరాజు ప్రమాణ స్వీకారం చేయడంతో శుక్రవారం జనసేన నాయకులు కేక్ కట్ చేసి వేడుక నిర్వహించారు. చిర్రి బాలరాజు నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. గునపర్తి చిన్ని, తెలగంశెట్టి ప్రసాద రాము, కురసం రమేశ్, మామిడిపల్లి వరప్రసాద్, ఒనిమిరెడ్డి సీతయ్య, మామిడిపల్లి స్వాతి, అనిశెట్టి రాధయ్య, వీడి కిషోర్, నాగు, ఉడతా గణేష్, సిద్ధ రామకృష్ణ, కరిబండి రాజు తదితరులు పాల్గొన్నారు.

జనసేన నేతకు మహిళల సత్కారం

ఏలూరు కార్పొరేషన్, జూన్ 21: అసెంబ్లీలో శుక్రవారం ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా డ్వాక్రా మహిళలు జనసేన జిల్లా అధికార ప్రతినిధి రెడ్డి అప్పలనాయుడును దుశ్శాలువాతో సత్కరించారు. డ్వాక్రామహిళలకు ప్రయోజనాలు కలిగే విధంగా చర్యలు తీసుకోవాలంటూ అభ్యర్థించారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అప్పలనాయుడు హామీ ఇచ్చారు. నగిరెడ్డి కాశీ నరేష్, సరిది రాజేష్, బొత్స మధు, వీరంకి పండు, రెడ్డి గౌరీశంకర్, అల్లు సాయిచరణ్ తదితరులు ఉన్నారు.

జూనియర్ కళాశాలలో త్వరలో గిరిజన బాలుర హాస్టల్


ఉపాధ్యాయులతో చర్చిస్తున్న ఐటీడీఏ డీడీ

జీలుగుమిల్లి, జూన్ 21: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో త్వరలో గిరిజన బాలుర వసతి గృహం ఏర్పాటు చేయనున్నట్లు ఐటీడీఏ డీడీ పీవీఎస్.నాయుడు తెలిపారు. ఇక్కడ ప్రస్తుతం 40 మంది గిరిజన విద్యార్థులు వసతి గృహంలో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. బాలికల ఆశ్రమ పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించి ప్రవేశాలపై ఆరా తీశారు. విద్యార్థినులకు అందించే వసతి సౌకర్యాలు పరిశీలించారు. రాత్రి వేళ స్టడీ అవర్స్ ఏర్పాటు, పరిసరాల పరిశుభ్రత, విద్యార్థుల హాజరు శాతం వంటి అంశాలపై ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు. బాలికల ఆశ్రమ పాఠశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ఏటీడబ్ల్యువో పి.జనార్ధన్ ఉన్నారు.

కష్టపడి చదివి ఉన్నత విద్యావంతులు కావాలి

పెదపాడు, జూన్ 21 : విద్యార్థులు కష్టపడి చదివితే మంచి భవిష్యత్ ఉంటుందని టీడీపీ నాయకుడు బొప్పుడి కాశీబాబు అన్నారు. పెదపాడు జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటుగా ఎమ్మెల్యే చింతమనేని ఖర్చుతో అందజేసిన నోట్ పుస్తకాలను గుత్తా అనిల్‌తో కలిసి శుక్రవారం అందజేశారు. కొత్తూరు చిన బాబు, ఆగోళ్ళ కృష్ణారావు, అక్కినేని రంగబాబు, వెంకట్రావు, సుబ్రహ్మణ్యం, సత్యనారాయణ జోజి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● ఉంగుటూరు: మండలంలోని ఉంగుటూరు, ఉప్పాకపాడు పాఠశాలల్లో శుక్రవారం స్టూడెంట్ కిట్లను పంపిణీ చేశారు. సర్పంచ్ బండారు సింధు, పాతూరి జగదీష్, ఎంఈవో కాండ్రేగుల శ్రీనివాసరావు, హెచ్‌ఎం పెద్దిరాజు పాల్గొన్నారు. ఉప్పాకపాడు పాఠశాలలో సర్పంచ్ మోహనరావు, ఎంపీటీసీ ఇంటి మంగరాజు, హెచ్‌ఎం నక్కా సుధాకర్ తదితరులు పుస్తకాలు పంపిణీ చేసారు.

● భీమడోలు: పోలసానపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు, సర్పంచ్ అసీనా రహీమాబేగమ్ పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. హెచ్‌ఎం తులసీ, ఎంఇవో భాస్కరకుమార్, వార్డు సభ్యులు, రామకృష్ణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పోలీస్ బాస్‌కు అధికారుల శుభాకాంక్షలు




డీజీపీగా సీహెచ్ ద్వారకాతిరుమలరావు బాధ్యతలను చేపట్టారు. పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆర్ నాగేశ్వరరావు, జిల్లా ట్రెజరర్ బండారు నాని కలసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. - ఏలూరు క్రైం


కుక్కునూరు కస్తూరిబా గాంధీ పాఠశాల బాలికల యోగాసనాలు


ఏలూరు రూరల్ మాదేపల్లి విద్యార్థుల యోగా విన్యాసాలు


ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో పోలీసు సిబ్బంది యోగాసనాలు

ఆరోగ్య యోగం

పాఠశాలల్లో ఉత్సాహంగా యోగా దినోత్సవం

ఏలూరు ఎడ్యుకేషన్, జూన్ 21: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పలు విద్యా సంస్థల్లో విద్యార్థులకు యోగాసనాలు వేశారు. యోగాతో ఉపయోగాలు, ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. సీఆర్‌ఆర్ పబ్లిక్ స్కూలులో ఎన్‌సీసీ 19 ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ముఖర్జీ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల బాల బాలికలు యోగాసనాలు ప్రదర్శించారు. కరస్పాండెంట్ వంకినేని రఘు కుమార్, ప్రిన్సిపాల్ సాయికుమారి శంకర్ తదితరులు పాల్గొన్నారు. కస్తూరిబా బాలికోన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ, సమగ్రశిక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డీఈవో అబ్రహం, ఎస్ఎస్ఏ ఏపీసీ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులతో యోగా ప్రాధాన్యం తెలియజేసే నినాదాలు చెప్పించారు. ఎస్ఎస్ఏ ఏఎంవో రామారావు, ఏఎల్ఎస్ కో-ఆర్డినేటర్ రాధాకృష్ణ, ఐఈ కోఆర్డినేటర్ బాస్కరరాజు, ఎంఈవో-2 రంగయ్య తదితరులు పాల్గొన్నారు. సీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల ఐక్యూఏసీ, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో అష్టాంగ మార్గాలు, వాటిని అనుసరించే పద్ధతులను కళాశాల సంస్కృత హెచ్‌వోడీ ఆచార్యులు వివరించారు. కరస్పాండెంట్ విష్ణుమోహన్, ప్రిన్సిపాల్ రామరాజు, పీజీ డైరెక్టర్ సతీష్‌బాబు తదితరులు పాల్గొన్నారు. సెయింట్ థెరిస్సా మహిళా కళాశాలలో సామూహిక యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సీ యోగా శిక్షకురాలు విజయ రత్నకుమారి, ఎన్‌సీసీ ఆఫీసర్ మేజర్ సెలీన్‌రోజ్, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ మరియా క్రిస్టియానా, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

● ఏలూరు టూటౌన్: యోగా వలన మానసిక ప్రశాంత, శారీరక ధృఢత్వం కలుగుతుందని ప్రభుత్వ హోమియో సీనియర్ మెడికల్ ఆఫీసర్ పీవీఎస్ఎన్.చౌదరి అన్నారు. వట్లూరు టీటీడీసీలో జిల్లా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం జరిగింది. యోగా గురువు వేముల ధర్మారావు ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు. పాఠశాల, కళాశాల విద్యార్థులతో నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఆర్.విజయరాజు, సర్వశిక్షఅభియాన్ ఏపీసీ సోమశేఖర్, డీపీవో తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, సెయింట్ థెరిస్సా విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రం వైద్య కళాశాలలో డైరెక్టర్ రతీదేవి ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు. ఉదయం 6గంటల నుంచి యోగా కార్యక్రమంలో వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. యూరాలజీ డాక్టర్ కె.రమేష్ యోగాసనాలు, యోగా వలన ప్రయోజనాలను వివరించారు. విద్యార్థులు పలు అసనాలు వేశారు. సీఈఓ డాక్టర్ హనుమంతరావు, డైరెక్టర్ డాక్టర్ కె.అంజిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.వేణుగోపాలరావు, సీవో ఎస్.రాజరాజన్, యోగా శిక్షకులు మల్లికార్జున, డాక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

● ఏలూరు రూరల్: మాదేపల్లిలోని జడ్పీ హైస్కూల్‌లో యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు యోగాసనాలతో అలరించారు. ఎంఈవో రంగయ్య మాట్లాడుతూ యోగాతో శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్నారు. యోగా అంటే కేవలం శారీరకశ్రమ మాత్రమే కాదని, శ్వాస, వ్యాయామాలతో కూడుకునే ఒత్తిడిని, ఆందోళనను తగ్గిస్తుందన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పువ్వల ఆంజనేయులు, పాఠశాల హెచ్‌ఎం, తదితరులు పాల్గొన్నారు.

● పోలవరం: నిత్యం యోగా చేయడం ద్వారా శారీరక మానసిక స్థైర్యాన్ని పొందవచ్చని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కరిబండి నాగరాజు సూచించారు. స్థానిక పాఠశాలలో యోగా డే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కొమ్మిశెట్టి వెంకటేశ్వరరావు, నంగినీడి శివ, కామిశెట్టి నాగరాజు, పీవీ గణేశ్, ప్రభాకర్, అల్లాడి ఈశ్వరరావు, చిలకా రాంబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

● దెందులూరు: క్రమం తప్పకుండా యోగా చేస్తే ఆరోగ్యం మెరుగవుతుందని గోపన్నపాలెం శ్రీసీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాల ప్రిన్సిపాల్ నతానియేల్ అన్నారు. గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ కళాశాలలో యోగా డే సందర్భంగా ప్రభుత్వ వ్యాయామ విద్యార్థులకు యోగా ప్రాముఖ్యత వివరించారు. దెందులూరు, గోపన్నపాలెం, కొవ్వలి పాఠశాలల్లో ఎంఈవోలు అన్నమ్మ, ప్రసాద్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.

● బుట్టాయగూడెం: సామాజిక ఆరోగ్య కేంద్రం యూనాని వైద్యాధికారి జి.ప్రియదర్శిని ఆధ్వర్యంలో జడ్పీ హైస్కూల్, ఎన్ఆర్.పాలెం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలల్లో యోగా దినోత్సవం నిర్వహించారు. చిన్ననాటి నుంచి యోగా సాధన చేయాలని ఎంఈవోలు టి.బాబురావు, సీహెచ్ నరేంద్ర సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో యోగా దినోత్సవం నిర్వహించారు. యోగా గురువు అమిత్‌కుమార్, డీవైఈవో కె.నీలయ్య, హెచ్‌ఎంలు ఇరపా గంగాదేవి, బి.శ్యాంబాబు, ప్రిన్సిపాల్ పీయూవీఎన్ మహేంద్రరావు, వైస్ ప్రిన్సిపాల్ ఎం.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

● కుక్కునూరు: మండలంలోని పలు పాఠశాలల్లో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బాలికలు యోగాసనాలు వేశారు. ఉపాధ్యాయులు యోగా అవశ్యకతను వివరించారు. ప్రతీ రోజు విద్యార్థులు యోగా చేయాలని సూచించారు. యోగాసనాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రసంశాపత్రాలు అందజేశారు.

● లింగపాలెం: మండలంలో ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు యోగాసనాలను ప్రదర్శించారు. యోగాతో మానసిక వత్తిడిని జయించవచ్చన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బి.కృష్ణ, పలువురు ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● చింతలపూడి: యోగా, ధ్యానంతో ఆరోగ్యం, మానసిక ప్రశాంతత పొందవచ్చని జూనియర్ సివిల్ జడ్జి మధుబాబు అన్నారు. చింతలపూడిలో పలుచోట్ల యోగా కార్యక్రమాలు నిర్వహించారు. కోర్టు ఆవరణలో మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో యోగాసనాలు, ధ్యానం నిర్వహించారు. బోసుబొమ్మ సెంటర్‌లో మెయిన్ రోడ్డుపై యోగాసనాలు ప్రదర్శించారు. నిర్వాహకులు జె.సూరారెడ్డి, వి.కమల మాట్లాడారు. పట్టణంలోని గురుకుల సంక్షేమ పాఠశాల, ప్రభుత్వ హైస్కూల్, సుబ్బరాజు స్కూల్ విద్యార్థులకు, యర్రగొండపల్లి, ప్రగడవరం గ్రామాల్లోని విద్యాసంస్థల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించారు. మానవత అధ్యక్షుడు ఎ.అప్పారావు, కె.నాగచిన్నారావు, అంకమరావు, ఎంఈవో కిరణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

● ద్వారకాతిరుమల: స్థానిక అంబేడ్కర్ గురుకులంలో మహిళా పోలీస్ పి.లక్ష్మీసుజన ఆధ్వర్యంలో విద్యార్థినులు యోగాసనాలు ప్రదర్శించారు. ప్రతిరోజూ యోగా సాధనతో విద్యార్థుల్లో ఏకాగ్రత, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులు యోగాసనాలు వేశారు.

● ఉంగుటూరు: మండలంలో యోగా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయుర్వేద ఆసుపత్రి ఆవరణలో సర్పంచ్ బండారు సింధు, యోగా శిక్షకులు పీవీ.పెద్దిరాజు, మందా జయలక్ష్మి, నారాయణపురం డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో యోగా గురువు కమ్ముల ఆదినారాయణ నేతృత్వంలో యోగా నిర్వహించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టీకే.విశ్వేశ్వరరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బీవీ.శ్రీనివాస్, సర్పంచ్ దిడ్ల అలకనంద కైకరం హైస్కూలులో ఎంఈవో శ్రీనివాసరావు, హెచ్‌ఎం గుళ్ళ ప్రసాదరావు, పాల్గొన్నారు. ఉప్పాకపాడు, బొమ్మిడి హైస్కూలులో యోగా నిర్వహించారు.

● కొయ్యలగూడెం: మండలంలోని పాఠశాలల్లో యోగా దినోత్సవం నిర్వహించారు. యోగా గురువు సూరిబాబును ఘనంగా సత్కరించారు. నిత్యం యోగా చేస్తే పూర్తి ఆరోగ్యం పొందుతారన్నారు.

● జీలుగుమిల్లి: నిత్యం యోగా చేయడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుందని ఎంఈవో కె.శ్రీనివాస్ అన్నారు. జీలుగుమిల్లి, వంకవారిగూడెం ఉన్నత పాఠశాలల్లో అంతర్జాతీయ యోగా డే నిర్వహించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు యోగా వలన కలిగే ప్రయోజనాలు తెలిపారు. ఎంఈవో2 బుచ్చియ్య, ప్రధానోపాధ్యాయులు చంద్రావతి, జనార్ధనరావు ఉన్నారు.

● భీమడోలు: స్థానిక సివిల్ జడ్జి, జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణంలో యోగా దినోత్సవాన్ని న్యాయాధికారి పీఎస్ఎస్ఆర్ఎ.రిషిక్ ఆదిత్య ప్రారంభించారు. యోగా గురువు భావనా రుషి పలు ఆసనాలను, ప్రాణాయామాలను, సూర్య నమస్కారాలు, మెడిటేషన్‌పై శిక్షణ ఇచ్చారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, రాంబాబు, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు. భీమడోలు జడ్పీ హైస్కూలులో శరణాల మాలతీరాణి, వెజ్జు ధర్మారావు, పాఠశాల హెచ్‌ఎం, విద్యార్థులు, యోగా మాస్టర్ రవికుమార్, ఎంఈవో భాస్కర్‌కుమార్, పాల్గొన్నారు.

● పెదవేగి: యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని మహిళా శిశు సంక్షేమశాఖ పీడీ పీవీఎల్.పద్మావతి అన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో కలసి యోగాసనాలు వేశారు. సీడీపీవోలు కె.విజయలక్ష్మి, ఎంఎస్.రాజశేఖర్, ఈవో వి.మల్లిక, సూపర్‌వైజర్ సీహెచ్.పార్వతి, అంగన్‌వాడీ కార్యకర్తలు కృష్ణవేణి, అనూరాధ, మల్లిక పాల్గొన్నారు.

● కామవరపుకోట: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎం.మల్లేశ్వరరావు ఎన్ఎస్ఎస్ విభాగం కోఆర్డినేటర్ జి.శ్రీనివాసరావు, అధ్యాపకులు రామ్మోహన్, ఇందిరాకుమారి, ఉషారాని, శ్రీనివాస్, దారావతు మల్లేష్ పాల్గొన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఒంటెద్దు ఏసువరప్రసాద్, కాకి సురేష్‌కుమార్, ఎస్ఆర్ఆర్. లక్ష్మీనారాయణరాజు, చెలికాని భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

● ఏలూరు కార్పొరేషన్: హనుమాన్‌నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద సీడీపీవో ఎ.పద్మావతి, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్ల బృందం యోగ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. టి.జోషి, జీఎంఎస్‌కె మాధవి, ఎంఎల్‌హెచ్‌పి జ్యోతి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

● జంగారెడ్డిగూడెం: స్థానిక ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు యోగాసనాలు వేశారు. చైర్మన్ మద్దిపాటి చైతన్య మాట్లాడుతూ యోగాతో ఒత్తిడి తగ్గుతుందన్నారు. క్యాంపస్ కో ఆర్డినేటర్ బి.మహేష్ మాట్లాడుతూ యోగ ప్రాచీన సాంప్రదాయమన్నారు. ప్రిన్సిపాల్ నాగమణి, వ్యాయామ ఉపాధ్యాయులు రాము, దుర్గారావు, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

● ఏలూరు క్రైం: పోలీస్ సిబ్బంది శారీరక, మానసిక ఒత్తిడి నుంచి విముక్తి పొందడానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని ఏఎస్పీ జి స్వరూపరాణి అన్నారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో యోగా దినోత్సవం నిర్వహించారు. సిబ్బందితో యోగసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ ఎన్ఎస్ఎస్ శేఖర్, ఏఆర్ డీఎస్పీ శ్రీహరి, ఆర్ఐ పవన్‌కుమార్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

● టి.నరసాపురం: మక్కినవారిగూడెం, టినరసాపురం, బొర్రంపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు యోగాసనాలు వేశారు. ఎంఈవోలు టి.రామ్మూర్తి ఎస్.కల్యాణి మాట్లాడుతూ యోగా చేయటం వల్ల శరీరానికి నూతనోత్సాహం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎల్.వెంకటేశ్వరరావు, బి.ఎల్ స్వామి, పలువురు ఉపాధ్యాయులు, పలువురు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల, టి.నరసాపురం ఉన్నత పాఠశాల, గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయ కళాశాల, జంగారెడ్డిగూడెం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల యోగాసనాలు

రైతుసంఘం ఆధ్వర్యంలో ఏరువాక


యర్రగొండపల్లిలో ఏరువాక దుక్కులు

చింతలపూడి, జూన్ 21: యర్రగొండపల్లిలో రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఏరువాక పూర్ణిమ కార్యక్రమం నిర్వహించారు. ఎడ్లకు పూజలు చేసి నాగలికట్టి పొలం దున్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సోమశేఖరాచార్యులు మాట్లాడుతూ అన్నంపెట్టే రైతన్నను ప్రభుత్వం ఆదుకోవాలని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు దొంతా కృష్ణ, కంచర్ల గురవయ్య రామచంద్రారెడ్డి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ విద్యుత్‌కు మీటర్లు వద్దు


ఏరువాక ప్రారంభించిన దేగా ప్రభాకర్

జంగారెడ్డిగూడెం, జూన్ 21: వ్యవసాయ ఆధారిత బోర్లకు విద్యుత్ మీటర్లు అమర్చే ప్రక్రియను ఉపసంహరించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి దేగా ప్రభాకర్, సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని గొల్లగూడెంలో రైతు సంఘం జిల్లా నాయకుడు చాకిరి సోమరాజు అధ్యక్షతన శుక్రవారం ఏరువాక కార్యక్రమం నిర్వహించారు. దేగా ప్రభాకర్ జెండాఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పొలాల్లో ట్రాక్టర్లతో దుక్కి దున్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య మాట్లాడుతూ రైతుల పంటకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలని, స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జేవీ.రమణరాజు, ఎర్రగొర్ల సూర్యచంద్రం, చాకిరి వీర వెంకట సత్యనారాయణ, ఎర్రగొర్ల రామకృష్ణ, మానికల రమేష్, జువ్వల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు సరఫరా చేయాలి

కుక్కునూరు, జూన్ 21: వ్యవసాయ సీజన్ ఆరంభమైందనందున రైతులకు సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు సరఫరా చేయాలని రైతు సంఘం నాయకులు ఎం.వెంకటాచారి అన్నారు. ఏపీ రైతుసంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా శుక్రవారం బరపటి నగరంలో ఏరువాక పౌర్ణమి కార్యక్రమం చేపట్టారు. రైతుల పట్ల, వ్యవసాయంపై కేంద్ర ప్రభుత్వం సక్రమంగా సాయం అందించడం లేదని ఆరోపించారు. రైతులు పంటలు సాగు చేసుకోవడానికి పెట్టుబడి కింద రుణాలు అందించాలని పూర్తి సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు ఇవ్వాలని ప్రతీ రైతుకు రూ.20వేలు సాయం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మడిపల్లి రమణయ్య, పల్లెల భిక్షం, చోడే నాగేష్, చోడే బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పెట్టుబడి సాయం అందించాలి

ఏలూరు టూటౌన్, జూన్ 21: రైతులు, కౌలురైతులకు పెట్టుబడి సాయం రూ.20వేలు అందించాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అన్నేభవన్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ వ్యవసాయ పెట్టుబడి కోసం అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎన్నికల హామీ మేరకు ఎకరానికి రూ.20వేలు పెట్టుబడిసాయం అందించాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ట్రాక్టర్ల పంపిణీలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని అన్నారు. ప్రభుత్వ పథకాలు వాస్తవ సాగుదారులకు అందటంలేదన్నారు. ఫలితంగా పేదరైతులు, కౌలురైతులు పంటసాగుకు అధిక పెట్టుబడులు పెట్టాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకాలు కౌలు రైతులకు అందటంలేదన్నారు. గత ప్రభుత్వం టార్పాలిన్లు సరఫరా చేయకపోవడం వలన తుఫాన్, వర్షాల వలన పంట తడిచిపోయి రైతులు నష్టపోయారని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వ్యవసాయాన్ని పునరుద్ధరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

ఎత్తిపోతలపై సమన్వయంతో పనిచేయాలి

అధికారులతో కలెక్టర్ సమీక్ష


మాట్లాడుతున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్

ఏలూరు కలెక్టరేట్, జూన్ 21: ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న చింతలపూడి ఎత్తిపోతల పనులపై సమన్వయంతో పనిచేయాలని, కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో ఇరిగేషన్, జాతీయ రహదారులు, రెవెన్యూ అధికారులతో చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులపై శుక్రవారం ఆయన సమీక్షించారు. ఏడు నియోజకవర్గాల పరిధిలో 4.5 లక్షల ఎకరాలకు సాగు నీరందించే ఇరిగేషన్ పనులకు అవరోధాలను అధిగమించి పనులు ముందుకు తీసుకువెళ్లాలన్నారు. వివాదాస్పద భూమికి సంబంధించి తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దని ఎన్‌హెచ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జేసీ లావణ్యవేణి, ఇరిగేషన్ ఎస్ఈ కె.శ్రీరామకృష్ణయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం.ముక్కంటి, ఆర్‌వి రామ్‌నాయక్, చింతలపూడి తహసీల్దార్ గోపాలకృష్ణ పాల్గొన్నారు.

పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

పోలవరం, జూన్ 21: పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి కోరారు. మండలంలో శుక్రవారం జరిగిన సీపీఎం కార్యకర్తల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలకు రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించామన్నారు. జిల్లాలో ప్రజా సమస్యలపై ప్రతి కార్యకర్త పని విధానాలకు మెరుగుపరుచుకోవాలని సూచించారు. పునరావాస గ్రామాలకు వెళ్లిన నిర్వాసితులకు ఇంకా అందవలసిన పరిహారాలు వెంటనే చెల్లించాలని కోరారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ ఏజన్సీలో 1/70 చట్టాన్ని అమలు చేయాలని గిరిజనుల సాగులో ఉన్న భూములకు పట్టాలు తక్షణమే ఇవ్వాలని సాగు అడంగల్‌కు ఎక్కించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు తెల్లం నాగమణి, మండల కమిటీ సభ్యులు తామా బాలరాజు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సాయికృష్ణ, మడివి చలపతి, బొరగం భూచంద్రం తదితరులు పాల్గొన్నారు.

భార్య కాపురానికి రావడం లేదని.. ఆత్మహత్య

ఏలూరు క్రైం, జూన్ 21: భార్య కాపురానికి రావడంలేదని మనస్తాపంతో ఒక యువకుడు శుక్రవారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఏలూరు నవాబుపేటకు చెందిన గొర్రెల రామకృష్ణ (32) అతిగా మద్యానికి బానిసయ్యాడు. దీంతో అతడి భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. శుక్రవారం రాత్రి పెద్దలను తీసుకొచ్చి మాట్లాడింది. అప్పటికి పూర్తిగా మద్యం మత్తులో ఉన్న రామకృష్ణ పెద్దల వద్ద గొడవపడ్డాడు. ఆమె కాపురానికి రానని తేల్చి చెప్పింది. దీంతో అతడు ఇంట్లోకి వెళ్లి ఉరి వేసుకున్నాడు. అతడిని కిందికి దించి ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. ఎమ్మెల్సీగా నమోదు చేసి ఆసుపత్రి అవుట్ పోస్ట్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ సంఘటనపై ఏలూరు వన్ టౌన్ పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాకీ అడిగితే చంపుతానని బెదిరింపు

జంగారెడ్డిగూడెం, జూన్ 21: బకాయి అడిగితే చంపుతానని బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై మంగయ్య తెలిపారు. జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన బొర్ర చంద్రపాల్‌కు పట్టణానికి చెందిన గుళ్ళపల్లి రాజశేఖర్ రూ.22 లక్షలు నగదు ఇవ్వాలి. బాకీ ఇవ్వాలని చంద్రపాల్ ఎన్నిసార్లు అడిగినా స్పందించడం లేదు. మధ్యవర్తిగా ఉన్న గుబ్బల వెంకటేశ్వరరావు అలియాస్ అబ్బాస్‌ను ఈ నెల 19న చంద్రపాల్ నగదు విషయమై ప్రశ్నించాడు. దీంతో గుబ్బల వెంకటేశ్వరరావు మరో ఇద్దరు కలిసి చంద్రపాల్‌పై ఇనుపరాడ్‌తో దాడిచేసి చంపుతామని బెదిరించారు. దీనిపై బాధితుడు చంద్రపాల్ ఫిర్యాదు చేసినట్లు ఎఎస్సై మంగయ్య తెలిపారు.

టీడీపీ జనసేన మధ్య ఫ్లెక్సీ ఏర్పాటుపై వివాదం

జీలుగుమిల్లి, జూన్ 21: జీలుగుమిల్లి ప్రధాన కూడలిలో టీడీపీ జనసేన ఫ్లెక్సీల ఏర్పాటుపై ఇరు పార్టీల యువకుల మధ్య శుక్రవారం వాగ్వివాదం చోటుచేసుకుంది. రెండు పార్టీల వారు ఒకేచోట ఫ్లెక్సీ ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. టీడీపీ ఫ్లెక్సీ ఉండడంతో తామే ఆ స్థానంలో ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తామని కొందరు, జనసేన పార్టీకి చెందిన యువకులు కొందరు తమ ఫ్లెక్సీ ఏర్పాటు చెయ్యాలని పట్టుబట్టారు. ఇరువర్గాలు సామరస్యంగా సమస్య పరిష్కరించుకోవాలని ఎస్సై వి.చంద్ర శేఖర్ నచ్చజెప్పారు.

కొట్లాట కేసు నమోదు

పెదపాడు, జూన్ 21 : గ్రామంలో ఈనెల 20న జరిగిన వివాహ కార్యక్రమంలో తనను కొట్టి గాయపర్చారంటూ కొణికి గ్రామానికి చెందిన తమ్మలాల వంశీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే గ్రామానికి చెందిన సాదం కిశోర్‌తో పాటు మరో తొమ్మిది మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ ఉద్యోగికి సత్కారం

ఏలూరు రూరల్, జూన్ 21: ఏపీఈపీడీసీఎల్‌లో కంపెనీ జనరల్ సెక్రటరీ కార్యాలయంలో జూనియర్ అకౌంట్స్ అధికారి సిహెచ్ సాయిబాబు శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఏలూరుసర్కిల్ ఆధ్వర్యంలో ఆయనను సత్కరించారు. ఎస్ఈ టి.సాల్మన్‌రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సాయిబాబు క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహించారన్నారు. డివిజన్‌స్థాయి అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శులు జి.వి కిరణ్, శివకుమార్, డీఈఈ జేపీ నటరాజన్, జిఏవీ.పాల్, ఎస్.వెంకటరావు, సీహెచ్ జాన్‌మోషే, సుందర్‌రావు, రాజ్‌కుమార్, వై.శ్రీనివాసరావు, ఇశ్రాయేల్, జయరాజు, తురగా రామకృష్ణ, బూక్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం..

- **ఏలూరు రూరల్ :** అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్యకార్యదర్శి ఎం.రవిచంద్రను రాష్ట్ర వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు, ఉపాధ్యక్షుడు ఎం.లక్ష్మీనారాయణ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.
- దొండపాడులో ఉమ ఎడ్యుకేషనల్, టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా దివ్యాంగుల పునరావాసం కేంద్రం ద్వారా అవసరమైన దివ్యాంగులకు సంస్థ కోఆర్డినేటర్ బి.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కృత్రిమ అవయువాలు అందజేశారు. దివ్యాంగులు ఫిజియోథెరపీ, ఆడియోలజీ, స్పీచ్ థెరపీ, యుడీఐడీ, నిరామయ హెల్త్‌కార్డుల సేవలు వినియోగించుకోవాలని కోరారు.
- **పోలవరం :** ప్రగడపల్లి పంచాయతీ కార్యాలయాన్ని ఎంపీడీవో జి.శ్రీను శుక్రవారం పరిశీలించారు. సిబ్బంది హాజరు, రికార్డుల నిర్వహణ, సచివాలయ సిబ్బంది హాజరు పరిశీలించారు. సర్పంచ్ బాపిరాజు, చాపర్ల వెంకటాచలం, ఏపీవో, తదితరులు పాల్గొన్నారు.
- **బుట్టాయగూడెం :** మండల పరిషత్ సమావేశం ఎంపీపీ కారం శాంతి అధ్యక్షతన ఈ నెల 28న జరుగుతుందని ఎంపీడీవో జి.సుధాప్రవీణ్ తెలిపారు. అన్నిశాఖల పురోగతిపై ప్రజాప్రతినిధులు సమీక్ష ఉంటుందని అధికారులు నివేదికలతో సమావేశానికి హాజరు కావాలన్నారు.
- **పెదపాడు :** పదో తరగతి ఆపై విద్యార్హత గల నిరుద్యోగ యువకులకు ఎలక్ట్రికల్ రిపేర్స్, హౌస్ వైరింగ్, ప్లంబింగ్‌పై ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ తెలిపింది.శిక్షణతో పాటుగా వసతి, భోజనం పూర్తిగా ఉచితమని, శిక్షణా కాలం 30 రోజులు ఉంటుందన్నారు. వివరాలకు 9948565256, 9533079471 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.
- **ద్వారకా తిరుమల :** వేంకటేశ్వరస్వామి దేవస్థానం సంస్కృతోన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు స్టీరియో మైక్ సెట్‌ను బహుమతిగా అందించారు. 2002-03లో పదో తరగతి చదివిన విద్యార్థులు తమ పాఠశాలకు రూ.15 వేల విలువైన మైక్‌సెట్‌ను స్కూల్ యాజమాన్యానికి అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.


నూజివీడు ట్రిపుల్ ఐటీలో యోగాసనాలు వేస్తున్న దృశ్యం


ముదినేపల్లిలోని ఐటీఐలో విద్యార్థుల యోగాసనాలు


ముసునూరులో యోగాసనాలు వేస్తున్న గురుకుల బాలికలు



మండవల్లి బాబా ధ్యాన మందిరంలో యోగాపై అవగాహన

ఆరోగ్యానికి యోగా

కైకలూరు, జూన్ 21: యోగాతో పరిపూర్ణమైన ఆరోగ్యం పొందవచ్చని కైకలూరు కోర్టు సీనియర్ సివిల్ న్యాయాధికారి వీవీఎన్‌వీ లక్ష్మి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కైకలూరు కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వేంపాటి సాయి ఆధ్వర్యంలో యోగా డే నిర్వహించారు. అనంతరం న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పలు యోగాసనాలను సాధన చేశారు. న్యాయవాదులు పవన్‌కాంత్, వడ్లాని శ్రీరామచంద్ర మూర్తి, గురజాడ ఉదయశంకర్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కైకలూరు పంచాయతీ కార్యాలయంలో యోగా గురువు ఉండ్రమట్ల సాంబ శివరావు విద్యార్థులకు యోగాసనాలు వేసే విధానాన్ని వివరించారు. పంచాయతీ కార్యదర్శి ఆదిరాజు వెంకటేశ్వరరావు, ఈవోపీఆర్డీ రవి శంకరరావు, బీజేపీ కన్వీనర్ వేంపాటి విష్ణురావు తదితరులు పాల్గొన్నారు.

కలిదిండి: కోరుకొల్లు జడ్పీ హైస్కూల్‌లో ఎంఈవో ప్రభాకర్ బాబు విద్యార్థులతో కలసి యోగా చేశారు. సంపూర్ణ ఆరోగ్యానికి, మానసిక ప్రశాంతతకు యోగా దివ్యౌషధమన్నారు. మహర్షులు వేసే ఆసనాలను శాస్త్రీయంగా క్రోడీకరించి యోగా శాస్త్రాన్ని పతంజలి మహర్షి మనకు అందించారన్నారు.

ముదినేపల్లి: ముదినేపల్లిలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులతో యోగసనాలు వేయించారు. ముదినేపల్లిలోని ఐటీఐలో ప్రిన్సి పాల్ సత్యనారా యణ ఆధ్వర్యంలో ఇనస్ట్రక్టర్లు, విద్యార్థులు యోగాలో పాల్గొన్నారు. పెయ్యేరు ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం బేతాళ రాజేంద్ర ప్రసాద్, టీచర్ చక్రధర్ ఆధ్వర్యం లో వైద్యశాఖ సిబ్బంది విద్యార్థులకు యోగాసనాలు నేర్పించారు.


చిన్నంపేటలో విద్యార్థులు, ఉపాధ్యాయుల యోగాసనాలు


కైకలూరులో యోగా చేస్తున్న న్యాయాధికారి లక్ష్మి, లాయర్లు

మండవల్లి: మండవల్లి సాయిబాబా ధ్యాన మందిరంలో యోగా గురువు తిరుమాలి బ్రహ్మం ఆధ్వర్యంలో యోగస నాలపై శిక్షణ ఇచ్చారు. వేంపాటి విష్ణు, గుడివాడ శివ, ముళ్లపూడి సత్తిబాబు, కూనపురెడ్డి శ్రీనివాసరావు, గుడివాడ గణేష్, బండారు వెంకయ్య, కౌరు సూర్యరావు, కూనపురెడ్డి కోటేశ్వర రావు, యిన్నా వెంకటేశ్వరరావు, తలారి వెంకట స్వామి, కరేటి బుజ్జి, గుడివాడ మురళీ, తదితరులు పాల్గొన్నా రు. జడ్పీ హైస్కూల్లో హెచ్ఎం ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యా ర్థులకు యోగాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

నూజివీడు: నూజివీడు ట్రిపుల్ ఐటీ యోగశాల ఆధ్వర్యంలో శుక్రవారం యోగా దినోత్సవాన్ని ఆర్జీయూకేటీ వీసీ విజయ్‌కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. యోగశాల, ఎన్‌సీసీ 4(ఏ) గరల్స్ యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వీసీ మాట్లాడుతూ యోగా మనస్సును, శరీరాన్ని ఒకటి చేస్తూ జ్ఞాపకశక్తిని పెంచుతూ శరీర దారుఢ్యాన్ని పెంచుతుందన్నారు. ఈ సందర్భంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో యోగా పోటీల్లో పాల్గొని 299 పతకాలను సాధించిన ఆర్జీయూకేటీ విద్యార్థులను ఆయన అభినందించారు. ప్రొఫెసర్ టి.చంద్రశేఖర్, ఏవో శ్రావణి, యోగా ఇన్‌స్ట్రక్టర్ అక్కినేని శ్రీధర్, కెప్టెన్ సీహెచ్ సుబ్బలక్ష్మి పాల్గొన్నారు. గొల్లపల్లిలో నియోజకవర్గ బీజేపీ నాయకుడు గోగినేని శ్రీనివాస కుమార్ అప్పారావు ఆధ్వర్యంలో యోగా డే నిర్వహించారు. ఆగిరిపల్లి వేద పాఠశాల విద్యార్థులతో యోగా క్లాసులను నిర్వహించారు. వేదపాఠశాల ప్రతినిధి సూర్య శర్మ, బీజేపీ సీనియర్ నాయ కులు శివరాజు వసుంధరాదేవి, వైఎస్ దొర్రై, కొవ్వలి బాబురావు తదితరులు పాల్గొన్నారు. బత్తులవారి గూడెంలో యోగాసన కార్యక్రమాలను నిర్వహించారు. మండల పరిషత్ పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ నూజివీడు మండల అధ్యక్షుడు ముసునూరి రాజా, గ్రామ అధ్యక్షుడు జి.పూర్ణచంద్రరావు, సర్పంచ్ లక్ష్మీ కాంతమ్మ, దాకారపు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

ముసునూరు: ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ఉల్లాసం చేకూరి ప్రశాంతత కలుగుతుందని ఎంఈవో బీవీ సుబ్బారావు అన్నారు. ముసునూరు గురుకుల పాఠశాలలో జరిగిన యోగా దినోత్సవంలో పాల్గొన్న ఆయన విద్యార్థులతో యోగాసనాలను వేయించారు. జడ్పీ పాఠశాలలో ఎంపీడీవో సీహెచ్.పద్మావతి దేవి, వైద్యాధికారిణి షకీనా ఇవాంజలి విద్యార్థులకు యోగా వల్ల కలిగే ప్రయోజనాలను వివరించగా, పీడీ అలీఖాన్ యోగాసనాలు వేయించారు. రమణక్కపేట జడ్పీ పాఠశాలలో పీడీ వాకా నాగరాజు విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. ఉపాధి కూలీలతో ఏపీవో రోజ్‌లీల యోగాసనాలు వేయించారు. ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, హెచ్ఎం సునీల, ప్రిన్సిపాల్ కె.ప్రవీణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చాట్రాయి: చిన్నంపేట జడ్పీ పాఠశాలలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంఈవో బ్రహ్మచారి, ఇన్‌చార్జ్ హెచ్ఎం హెచ్.రవి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. యోగాతో మానసిక ఉల్లాసంతో పాటు ఏకాగ్రతతో కూడిన క్రమశిక్షణ అలవడుతుందన్నారు. చిత్తపూరు జడ్పీ హైస్కూలులోను యోగా డే నిర్వహించారు.

ఆగిరిపల్లి: ఎన్ఆర్ఐ కళాశాల ప్రాంగణంలో ఉమెన్ ప్రొటెక్షన్ అండ్ గ్రీవెన్స్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థినులతో యోగాభ్యాసం చేయించారు. సీఎస్ఐ డీన్ కేవీ సాంబశివరావు ధ్యానం, శ్వాసకు సంబంధించిన ఆసనాలపై వివరించారు. ఆగిరిపల్లి జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులతో యోగాభ్యాసం చేయించి ఏకాగ్రత, ఒత్తిడిని దూరం చేసుకోవడం, శరీర దృఢత్వానికి యోగా ఎలా ఉపయోగపడుతుందో హెడ్ మాస్టర్ పుష్పలత వివరించారు. ప్రభుత్వ హోమియో ఆసుపత్రిలోని యోగా సెంటర్లో డాక్టర్ రజిత ఆధ్వర్యంలో యోగా


కోరుకొల్లు హైస్కూల్‌లో యోగా చేస్తున్న ఎంఈవో, విద్యార్థులు


ఎమ్మెల్యేలుగా ప్రమాణ స్వీకారం అనంతరం సీఎం చంద్రబాబుకు శుభాకాంక్షలు చెబుతున్న కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్. మంత్రి లోకేశ్‌కు మంత్రి పార్థసారథి అభినందన

ప్రమాణ స్వీకారం.. అభినందనలు

కైకలూరు/నూజివీడు, జూన్ 21: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం అమరావతిలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం సీఎం చంద్రబాబును, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతూ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వివాదాలకతీతంగా నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. కాగా నూజివీడు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రి కొలుసు పార్థసారధి మంత్రి లోకేశ్‌ను కలిశారు.

విదేశీ విద్య పేరు మార్పుపై హర్షం



కైకలూరు, జూన్ 21: అంబేడ్కర్ విదేశీ విద్య పేరును మార్చేసి జగన్ చరిత్ర హీనుడుగా మిగిలి పోయాడని టీడీపీ దళిత నాయకులు అన్నారు. శుక్రవారం కైకలూరు తాలుకా సెంటర్లోని అంబేడ్కర్ విగ్రహానికి టీడీపీ దళిత నాయకుల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు అంబేడ్కర్ విదేశీ విద్య పేరుతో 1200మంది దళిత విద్యార్థులను విదేశాల్లో చదువుకునేందుకు రుణ సదుపాయాన్ని కల్పించారన్నారు. ఆ పథకాన్ని జగన్ ప్రభుత్వంలో అంబేడ్కర్ పేరును సైతం తొలగించి జగన్ విదేశీ విద్య అని పేరు మార్పు చేసి అంబేడ్కర్‌ను అవమానించారన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే అంబేడ్కర్ విదేశీ విద్య పేరిట ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాలవీరాంజనేయస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ ఎస్సీసెల్ నాయకులు వీరాబత్తిన సుధా, సదర్ల నూరి, ఈదా వెంకటస్వామి, వాసిపల్లి సతీష్‌కన్నా తదితరులు పాల్గొన్నారు.

బాలికలు కీడల్లో నైపుణ్యం సాధించాలి



ముసునూరు, జూన్ 21: బాలికలు విద్యతో పాటు ఆటల్లో కూడా నైపుణ్యం కనబర్చి ఉన్నత స్థాయికి వెళ్లాలని హెచ్ఎం పీవీఎస్ రామకృష్ణరాజు అన్నారు. రమణక్కపేట జడ్పీ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న వాకా నాగరాజు ఉచితంగా ఇచ్చిన బాస్కెట్‌బాల్ క్రీడా సామగ్రిని శుక్రవారం విద్యార్థులకు హెచ్ఎం అందజేశారు. పీడీ నాగరాజును ఉపాధ్యాయులు అభినందించారు.

క్రైం సమాచారం

పోలింగ్ రోజు వివాదంపై కేసు నమోదు

ముదినేపల్లి, జూన్ 21 : సార్వత్రిక ఎన్నికల నాడు ఓటేసే విషయంలో ఇద్దరి మధ్య ఏర్పడిన వివాదంపై శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేశారు. ముదినేపల్లి ఏఎస్ఐ పద్మజ వివరాల ప్రకారం మే నెల 13న ములకలపల్లి పోలింగ్ బూత్‌లోకి కొసరాజు వెంకట నాగేశ్వరరావు క్యూలో కాకుండా సరాసరి ఓటేసేందుకు వెళ్తుండగా, దాసరి యేసుబాబు అనే వ్యక్తి అభ్యంతరం తెలిపాడు. దీనిపై వారి మధ్య వాగ్వాదం జరిగింది. అయితే తాను గుండె జబ్బు మనిషినని, క్యూ లైన్‌లో ఉండలేనని చెప్పినా వినకపోవటంతో నాగేశ్వరరావు వెంటనే ఇంటికి వెళ్లి ఆస్పత్రి డిశ్చార్జి షీట్ తీసుకొచ్చి చూపించి పీవో అనుమతితో ఓటేసి వెళ్లిపోయాడు. అయితే మరుసటి రోజు యేసుబాబు, మరో నలుగురు వ్యక్తులు తన ఇంటికి వచ్చి బెదిరించినట్టు నాగేశ్వరరావు ముదినేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే అప్పట్లో బందోబస్తు డ్యూటీల ఒత్తిడిలో కేసు నమోదు చేయలేదు. ఇటీవల ఫిర్యాదు దారుడు నాగేశ్వరరావు కేసు నమోదు చేయాల్సిందేనని కోరటంతో జాప్యం జరిగిన కారణంగా కేసు నమోదుకు కైకలూరు కోర్టు అనుమతి కోరారు. కోర్టు నుంచి గురువారం అనుమతి రావటంతో శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

అక్రమ మద్యం ధ్వంసం

కైకలూరు, జూన్ 21: కైకలూరు రూరల్ ఎస్సై టి రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం 67 కేసుల్లో సీజ్ చేసిన 422 లీటర్ల మద్యాన్ని ధ్వంసం చేశారు. ఏలూరు అడిషనల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎ. గణపతి ఆధ్వర్యంలో మద్యం సీసాలను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నాలుగేళ్లుగా 67 కేసుల్లో మద్యం సీసాలను సీజ్ చేశామని, ఆ కేసులు పరిష్కారం అనంతరం మద్యం సీసాలను ధ్వంసం చేస్తున్నట్లు తెలిపారు. వీర్వోలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



ఆక్వా మందుల దుకాణాల తనిఖీలు

కైకలూరు, జూన్ 21: ఆక్వా మందుల దుకాణంలో యాంటీ బయోటిక్స్ మందుల విక్రయాలు జరిపితే చర్యలు తీసుకుంటామని మత్స్యశాఖ ఏడీ చాన్‌బాషా హెచ్చరించారు. శుక్రవారం కైకలూరులో పలు ఆక్వా మందుల దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ టీం దాడులు నిర్వహించారు. పలు దుకాణాల్లో నిషేధిత యాంటి బయోటిక్స్‌ను గుర్తించారు. ఆక్వా మందుల షాపుకు మత్స్య శాఖ నుంచి తీసుకోవాల్సిన అనుమతులు ఖచ్చితంగా ప్రతీ దుకాణాదారుడు తీసుకోవాలని, గతంలో పొందిన వారు వారి లైసెన్సులను రెన్యువల్ చేసుకోవాలని నోటీసులను అందజేశారు. రైతులు నేరుగా దుకాణాదారుల వద్ద రొయ్యల వ్యాధులు తగ్గేందుకు మందులు కొనుగోలు చేస్తున్నారని అందులో యాంటీ బయోటిక్స్ లేకుండా విక్రయాలు చేయాలని లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ షేక్ అబీద్ అలీ, ఫుడ్ సేఫ్టీ అధికారి విజయరామరాజు, ఎంపెడా స్టేట్ కోఆర్డినేటర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో దోమల మందు పిచికారీ



నూజివీడు టౌన్, జూన్ 21: దోమల నియంత్రణకు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని, నూజివీడు సబ్ యూనిట్ ఆఫీసర్ ఎం. యలమంద అన్నారు. మలే రియా వ్యతిరేక మాసోత్సవాన్ని పురస్కరించుకుని నూజివీడు పట్టణ పరిధిలోని వసతి గృహాల్లో దోమలు వ్యాప్తి చెందకుండా మలాథియాన్‌ను స్ప్రే చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగీ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు దోమలతో వ్యాప్తి చెందుతాయని, వాటిని నియంత్రించేందుకు మలాథియాన్‌ను వినియోగిస్తున్నట్లు తెలిపారు. నూజివీడు అర్బన్ పీహెచ్‌సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



పాఠ్య పుస్తకాల పంపిణీ

మండవల్లి, జూన్ 21: మండవల్లి ప్రాథమిక పాఠశాల-1 విద్యార్థులకు శుక్రవారం పాఠ్యపుస్తకాలు, కిట్లు పంపిణీ చేశారు. సర్పంచ్ మెండా ఝాన్సీ సురేష్, గుడివాడ చిట్టిబాబు, హెచ్ఎం ప్రదీప్‌కుమార్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, కిట్‌లను పాఠశాల పంపిణీ చేశారు. టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు ముళ్లపూడి సత్తిబాబు, బోయిన రాజేష్, కూనపురెడ్డి కోటేశ్వరరావు, గుడివాడ గణేష్, గుడివాడ శ్యాము, గుడివాడ మురళీ చాబత్తిన విజయ్ పాల్గొన్నారు.



సర్కారు బడులను సద్వినియోగం చేసుకోండి

ముసునూరు, జూన్ 21: ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ నాయకులు జట్టిపల్లి బుజ్జిబాబు, చలమాల మల్లేశ్వరరావు అన్నారు. శుక్రవారం లోపూడి ఎంపీ యూపీ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగ్‌లు, బెల్ట్‌లు తదితర సామగ్రిని పంపిణీ చేశారు. నాయకులు మట్టా చెన్నారావు, సోదగాని రాంబాబు, కోటగిరి చిన్నఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

కలిదిండి, జూన్ 21: విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సర్పంచ్ పి.భోగేశ్వరరావు అన్నారు. శుక్రవారం అమరావతి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. పీఎంసీ ఛైర్మన్ వై.ఈశ్వరి, ప్రధానోపాధ్యాయుడు బెనర్జి, ఉపాధ్యా యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


గుడిపాడులో ఏరువాకలో పాల్గొన్న రైతు సంఘం నాయకులు

గుడిపాడులో ఏరువాక పౌర్ణమి వేడుకలు

ముసునూరు, జూన్ 21: రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గుడిపాడులో ఏరువాక పౌర్ణమి నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రాయంకుల లక్ష్మణరావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావులు, రైతులు నాగలి, ఎద్దులకు పూజచేసి ఏరువాక సాగించారు. బడుగు, బలహీన వర్గాల వారు గత 40 ఏళ్ళుగా గుడిపాడులో పోడు భూములను సాగుచేసుకుంటున్నారని, ప్రతి ఏటా ఈ భూముల్లో ఏరువాక పౌర్ణమి పూజలు నిర్వహించి, సాగు పనులను ప్రారంభిస్తారని లక్ష్మణరావు తెలిపారు. రైతు సంఘం నాయకులు కూచిపూడి నాగేశ్వరరావు, చలసాని జగన్‌మోహన్‌రావు, కె. రామకృష్ణ, కుప్పాల నాగేశ్వరరావు రైతులు, మహిళలు పాల్గొన్నారు.

చంద్రబాబు సీఎం కావడం రాష్ట్ర ప్రజల అదృష్టం

ముదినేపల్లి రూరల్, జూన్ 21: నాడు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో వైసీపీ మంత్రులు, చంద్రబాబును అగౌరవపర్చడంతో కౌరవసభలో ఉండలేనని వెళ్ళిపోయిన చంద్రబాబు తిరిగి గౌరవసభలో సీఎంగా కాలుపెట్టడం రాష్ట్రప్రజల అదృష్టమని పశుగణాభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ కొత్త నాగేంద్రకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ నాటి సభనుంచి వెళ్ళిపోయిన చంద్రబాబు ప్రజాక్షేత్రంలోకి వెళ్ళి తనకు జరిగిన అన్యాయాన్ని ప్రజలకు వివరించి, చైతన్యపర్చడంతో ప్రజలు ఏకతాటిపై నిలిచి చంద్రబాబుకు మద్దతు పలికారని నాగేంద్రకుమార్ ప్రశంసించారు.

పంచాయతీల్లో సచివాలయాల్ని విలీనం చేయాలి

ముదినేపల్లి రూరల్, జూన్ 21: పంచాయతీల్లో సచివాలయ వ్యవస్థను విలీనం చేసి సచివాలయ సిబ్బందిపై పూర్తి అధికారాలను పంచాయతీ సర్పంచ్‌లకు కేటాయించాలని, పెదపాలపర్రు సర్పంచ్ ఘంటా రాకేష్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో పంచాయతీ వ్యవస్థను భ్రష్టుపట్టించారన్నారు.

పాడిరైతుల సంక్షేమమే లక్ష్యం

చాట్రాయి, జూన్ 21: పాడిరైతు సంక్షేమం, కృష్ణామిల్క్ యూనియన్ లక్ష్యమని కృష్ణామిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. చాట్రాయి మండలం సోమవరం, పోలవరం పాల సంఘాలను ఆయన శుక్రవారం సందర్శించి రైతులతో సమావేశమై మాట్లాడుతూ నూతన విధానాలతో పాల దిగుబడిని ఎలా పెంచుకోవాలి, సబ్సిడీపై అందించే దాణా ఎలా వినియోగించుకోవాలి తదితర అంశాలను వివరించారు. పాలకవర్గ సభ్యులు బొట్టు రామచంద్రరావు, తిరువూరు క్లస్టర్ మేనేజరు టి.సాంబశివమూర్తి, సోమవరం సంఘ అధ్యక్షురాలు పి.లక్ష్మి, పోలవరం సంఘ అధ్యక్షులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.


చెక్కపల్లిలో రైతుల శిక్షణలో మాట్లాడుతున్న ఏవో ఉషాకుమారి

విత్తన ఎంపికే కీలకం

ఏలూరు జిల్లా వనరుల కేంద్రం ఏవో

ముసునూరు, జూన్ 21: నాణ్యమైన విత్తనం, వరి నారుమడులతో అధిక దిగుబడులు సాధించవచ్చని ఏలూరు జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారిణి ఉషాకుమారి అన్నారు. శుక్రవారం చెక్కపల్లిలో రైతులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన నారుమడులు పెంచడానికి విత్తనశుద్ధి, సమగ్ర పోషక యాజమాన్యం, సమగ్ర చీడపీడల యాజమాన్య పద్ధతులను పాటించాలని సూచించారు. ఎకరానికి 20 కేజీల నాణ్యమైన విత్తనాలను నారుమడి కోసం ఎంపిక చేసుకుని, మూడు గ్రాముల కార్బెండిజంలో ఒక కేజీ విత్తనాలను విత్తనశుద్ధి చేసుకుని మడి కట్టుకోవాలన్నారు. నారుమడి కోసం ఎంపిక చేసిన స్థలాన్ని 4, 5రోజుల వ్యవధిలో బాగా దమ్ము చేసుకోవాలని సూచించారు. పలుచగా నీరు పెట్టి తయారు చేసుకున్న నారుమడిలో మడికట్టి మొలకెత్తిన విత్తనాలను సమానంగా చల్లుకోవాలన్నారు. సమగ్ర పోషక యాజమాన్యంలో భాగంగా 4 కేజీల యూరియాను రెండుసార్లు, 6 కేజీల సూపర్ ఫాస్ఫేట్, 2 కేజీల పొటాష్‌ను నారుమడిలో చల్లుకోవాలని ఏవో వివరించారు. అనంతరం కలుపు నివారణకు బుటాకోర్ మందును ఒకలీటర్ నీటికి 10 మిల్లీగ్రాములను కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఏఈవో రామకృష్ణ, వీహెచ్ఏలు సాత్విక, తోట మురళీ, సాయిదుర్గ, ఎఫ్‌పీవో అధ్యక్షులు చిలుకూరి వెంకటేశ్వరరావు రైతులు పాల్గొన్నారు.

నేడు క్యాంపస్ ఇంటర్వ్యూలు

నూజివీడు టౌన్, జూన్ 21: నూజివీడు సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో దివీస్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో శనివారం క్యాంపస్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్లు టి.సాంబశివరావు, గొల్లపూడి రవిబాబులు తెలిపారు. ఎంఎస్‌సీ (కెమిస్ట్రీ), బిఫార్మసీ, బీఎస్సీ(ఎంపీసీ), బీఎస్సీ(సీబీజడ్) కోర్సులు పూర్తిచేసిన అభ్యర్థులు తమ బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో ఇంటర్వ్యూకు శనివారం ఉదయం 9 నుంచి 3 గంటల వరకు హాజరుకావచ్చని, ఇతర వివరాలకు 77948 20397 ఫోన్ నంబర్లో సంప్రదించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కైకలూరు, జూన్ 21: మండలంలోని పల్లెవాడ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మెయింటినెన్స్ పనుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఈఈ కె రామకృష్ణ తెలిపారు. శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పల్లెవాడ, చిన్నరామవరం, గోనెపాడు, సింగాపురం, నత్తగుల్లపాడు, భుజబలపట్నం, కొల్లేరు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

నూజివీడు టౌన్: నూజివీడు పట్టణంలో శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఈఈ సత్యనారాయణ తెలిపారు. అమ్మవారితోట, తుమ్మలవారి బజారు, మొగల్ చెరువు తదితర ప్రాంతాల్లో విద్యుత్‌లైన్‌లలో మరమ్మతుల కారణంగా సరఫరా ఉండదని తెలిపారు.

కార్యదర్శుల నియామకం

ముదినేపల్లి, జూన్ 21 : మండలంలోని ఆరు గ్రామ పంచాయతీలకు కార్యదర్శులను నియమిస్తూ కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని గ్రామ సచివాలయాల గ్రేడ్-5 కార్యదర్శులను ఖాళీగా ఉన్న పంచాయతీలకు పూర్తిస్థాయి అధికారాలతో నియమించారు. పెయ్యేరు సచివాలయ గ్రేడ్-5 కార్యదర్శి ఎల్.శివ నాగేశ్వరరావును దాకరం పంచాయతీకి, గురజ సచివాలయం నుంచి ఎస్.హారికను సంకర్షణపురం పంచాయతీకి, వణుదుర్రు సచివాలయం నుంచి ఎస్.సునీల్ కుమార్‌ను ప్రొద్దువాక పంచాయతీకి, వడాలి సచివాలయం నుంచి కె.ఆదిలక్ష్మిని కోమర్రు పంచాయతీకి, వాడవల్లి సచివాలయం నుంచి ఎం.పవన్ కుమార్‌ను ఊటుకూరు పంచాయతీకి, నూజివీడు మండలం సుంకొల్లు సచివాలయం నుంచి రేవతిని కాకరవాడ పంచాయతీ కార్యదర్శిగా నియమించారని ముదినేపల్లి మండల ఈవోపీఆర్‌డి డి.లక్ష్మీనారాయణ తెలిపారు.

ముదినేపల్లి విద్యార్థికి ఐఐటీలో సీటు


విజయరాజు

ముదినేపల్లి, జూన్ 21 : ఈ ఏడాది జరిగిన జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో ప్రతిభ చూపిన ముదినేపల్లికి చెందిన బండి విజయరాజు అనే విద్యార్థికి తిరుపతి ఐఐటీలో సీటు లభించింది. ముదినేపల్లికి చెందిన బండి ఇమ్మాని యేలు కుమారుడైన విజయ రాజు ముదినేపల్లి జడ్పీ హైస్కూల్‌లో పదవ తరగతి పాసై, కుంటుముక్కల ఏపీ రెసిడెన్షియల్ కళాశాలలో ఇంటర్ పాసై ఐఐటీ సీటు సాధించాడు. హైస్కూల్ హెచ్ఎం విజయకుమార్, ఉపాధ్యాయులు విజయరాజును అభినందించారు.

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడికి సత్కారం



ముదినేపల్లి, జూన్ 21 : టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితుడైన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు యాదవ్‌ను ముదినేపల్లి మండలానికి చెందిన రాష్ట్ర కార్యదర్శి కొత్త నాగేంద్ర కుమార్ అభినందించారు. శుక్రవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో కలసి శ్రీనివాసరావును అభినందించారు.

వృద్ధాశ్రమంలో పుట్టినరోజు వేడుకలు



కైకలూరు, జూన్ 21: వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనాలు, పండ్లను జనసేన నాయకుడు బెల్లపుకొండ బాబు పంపిణీ చేశారు. శుక్రవారం తన పుట్టినరోజు సందర్భంగా తామరకొల్లులో వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేశారు. జనసేన నాయకుడు షైగాపుల రామాంజనేయలు, ముమ్మారెడ్డి నాగమల్లేశ్వరరావు, చెన్నంశెట్టి నందకిషోర్, మణికంఠ, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.



నేను బడికి పోతా ర్యాలీ...

మండవల్లి, జూన్ 21: అయ్యవారి రుద్రవరంలో శుక్రవారం నేను బడికి పోతా ర్యాలీని ఎంఈవో-2 రత్న సునందం ఆధ్వర్యంలో నిర్వహించారు. దళితవాడ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిరిగిరి పిచ్చయ్య, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని నేను బడికి పోతా అనే కార్యక్రమంపై అవగాహన కల్పించారు.